

నేటి దినపత్రిక

# సూర్య

అన్నమయ్య

www.suryaa.com

శుక్రవారం | 13 జూన్ 2025

పేజీలు 8


# 15 నుండి సమస్య మీది పరిష్కారం మాది...



- టిడిపి కార్యకర్తల, ప్రజల పార్టీ,,,
- సేవ చెయ్యడమే మా పని,,,
- ఏడాది లో ప్రతి ఒక్కరికి న్యాయం,,,

-ఘనంగా ఏడాది కూటమి పాలన వేడుకలు

-రాజంపేట అభివృద్దే నా లక్ష్యం... -తమకు వైసీపీ పార్టీ నే ప్రత్యర్థి...

-రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు...



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలకోసం పనిచేసే పార్టీ అని,అలాంటి పార్టీ ఎంతో మంది సామాన్య కార్యకర్తలను నాయకులుగా తీర్చి దిద్దిన పార్టీ అని, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ముందుండి నడిపిస్తూ నేడు ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాజంపేట టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త తల ఎత్తుకొని తిరిగేలా పాలన ఉందని,టిడిపి నాయకులు ,కార్యకర్తలు పోరాడాల్సింది వైసీపీ అరాచకాల పైన అని,తాను ఎల్లపుడు టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటానని, కార్యకర్తలకు అండగా ఉండడమే మా పని అని, అధిష్టానం కూడా కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని,వైసిపి గేమ్ లో మనం బలికావద్దనీ హితవు పలికారు.అధిష్టానం ఆదేశాలు పాటించడమే ఒక నాయకునిగా నా పని అని,ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని, టిడిపి పార్టీ లో అన్ని కులాలు,మతాలు సమానమే ఉంటాయని, కలసి కట్టుగా

మిగతా 2లో

## బాల్య వివాహం చేయడం చట్టరీత్యా నేరం

-నేటి దినపత్రిక సూర్య వార్తకు స్పందన




**రామాపురం, మేజర్ న్యూస్:** ఆగని బాల్య వివాహాలు అనే శీర్షిక గురువారం నేటి దినపత్రిక సూర్యలో ప్రచురణ కావడంతో జిల్లా బాలల సంరక్షణ అధికారి రవి గురువారంరామాపురం మండలం చిట్లూరు గ్రామంలోని హరిజనవాడ యందు బాల్య వివాహాలపైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి



రవి మాట్లాడుతూ చిన్న వయస్సు లో వివాహం చేయడం చట్ట రీత్యా నేరం, అందుకు ప్రభుత్వం ద్వారా ఒక లక్ష జరిమానా, రెండు సంవత్సరాలు జైలు

మిగతా 2లో

## అరాచకాలు చేస్తే అంతం చేస్తాం...!

-ఇక వైసిపి ఆటలు సాగనివ్వం

-దాసరిపల్లి జయచంద్రారెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** గత వైకాపా ఎమ్మెల్యే తంబళ్లపల్లెను బ్రిటిష్ పాలన కంటే హీనంగా అరాచకాలు, దౌర్జన్యాలతో దోచుకోగా మా కూటమి పాలనలో ఏడాదిలోనే తంబళ్లపల్లె ను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నట్లు తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయచంద్రారెడ్డి తెలిపారు. గురువారం తంబాలపల్లి నియోజకవర్గ కేంద్రంలో ఏడాది కూటమి పాలన విజయోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల నుండి





జయచంద్రారెడ్డి వేలాదిమంది టిడిపి కుటుంబ సభ్యుల జయజయ ధ్వానాలమధ్య పాత బస్టాండ్ మీదుగా క్రాస్ రోడ్డు చేరుకున్నారు. ఈ సందర్భంగా వందలాది మహిళలు జయచంద్రారెడ్డికి కర్పూర హారతులతో స్వాగతం పలికి వీర తిలకం దిద్ది స్వాగతించారు. ఎన్టీఆర్ ఘాట్లో ఏడాది విజయోత్సవ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ర్యాలీ ఉద్దేశించి జేసీఆర్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం లో గత ఎమ్మెల్యే ప్రశాంతమైన తంబళ్లపల్లెలో దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ కేసులతో టిడిపి నాయకులను, ప్రజలను భయభ్రాంతులనుచేసి ఇసుక, మైనింగ్, పేదల భూముల దోపిడి చేయడంతప్ప అభివృద్ధి చేసింది శూన్యం

మిగతా 2లో

సూర్య
www.suryaa.com



# డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావుని వరించిన మరో పురస్కాం

**- ప్రతిష్టాత్మక తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్ ఐకాన్ అవార్డుకు ఎంపిక**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విశ్రాంత బ్యాంకు మేనేజర్,ప్రజా చైతన్య స్రవంతి ట్రస్ట్ మరియు ది టౌన్ ఎఫెక్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతి రావుకు తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్ ఐకాన్ అవార్డు - 2025 వరించింది.2012 సంవత్సరం నుండి అనేక సమస్యలపైన చేస్తున్న సామాజిక సేవలలో క్రియాశీలక పాత్రను టాలెంట్ సెర్చ్ ఫౌండేషన్ గుర్తించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐకాన్ అవార్డ్స్ - 2025కు ఎంపిక చేసింది.ఈ అవార్డును 14వ తేది హైదరాబాద్ అబిడ్స్‌లోగల తెలంగాణ సరస్వతా పరిషత్ నందు ప్రదానం చేయనున్నారు.ఇప్పటికే ఈయన రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో వివిధ సంస్థలు ప్రదానం చేసిన పలు అవార్డులను రెండు అంకెల సంఖ్యలో అందుకున్నారు.దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 15 మంది ప్రముఖులను ఎంపిక చేసి వారికి ఐకాన్ అవార్డు - 2025తో టాలెంట్ సెర్చ్ ఫౌండేషన్ సత్కరిస్తోంది. ఇందులో మదనపల్లి పట్టణానికి చెందిన గొల్లపూడి తిరుపతిరావు ఉన్నారు.ఈయన మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సుదీర్ఘ కాలంగా పోరాడుతున్నారు.అలాగే పచ్చదనం పెంపొందించడం కోసం మరియు ఏపుగా పెరిగిన చెట్లను విచక్షణ రహితంగా కొట్టివేయడానికి విరుద్ధంగా పోరాడటంతో పాటు సాంస్కృతిక కళలను పది కాలాలపాటు బ్రతికించాలన్న ఆశయంతో సేవలు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐఖాన్ అవార్డు -2025 ను అందుకుంటున్న గొల్లపూడి తిరుపతి రావును పలువురు సీనియర్ సిటిజన్స్,పుర ప్రముఖులు టిఎస్‌ఏ కృష్ణ మూర్తి,కె.వెంకట్రమణ,అంజలి ఇందూరి,ప్రజాచైతన్య స్రవంతి మరియు ది టౌన్ ఎఫెక్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అవగాహన కార్యక్రమం

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** పుల్లంపేట విద్యుత్ శాఖ ఏ.ఈ.పి కుమార్ నాయుడు ఆధ్వర్యంలో నేడు ప్రధానమంత్రి సూర్య గర్ యోజన పథకం పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతున్నది. శుక్రవారం నాడు పుల్లంపేట శ్రీనివాస కళ్యాణ మండపం నందు సాయంత్రం 04:00 కు ఈ సదస్సు ప్రారంభమగును ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజంపేట విద్యుత్ శాఖ ఈ ఈ ఎన్ రాజశేఖర్ రెడ్డి పాల్గొంటున్నారు ఇందులో విద్యుత్ వినియోగదారులు పెద్ద ఎత్తున పాల్గొని సోలార్ విద్యుత్ పై ఉన్న సందేహాలను తీర్చేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ వారు మరియు నెట్ క్యాంప్ సోలార్ వారు పాల్గొంటున్నారని పుల్లంపేట విద్యుత్ శాఖ ఏఈ తెలిపినారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన

**- ఎమ్మెల్యే జహా తనయుడు జునైద్ అక్బరీ ఆధ్వర్యంలో సంబరాలు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా గురువారం మదనపల్లి పట్టణం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ భాషా తనయుడు,యువ నాయకులు జునైద్ అక్బరీ హాజరయ్యారు.ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పెద్దఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు మధ్య కేక్ కోసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జునైదు అక్బరీ మాట్లాడుతూ వైసిపి రాక్షస పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రజలు విముక్తి పొందిన రోజని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని గుర్తుచేశారు.ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు,రాజధాని పునఃనిర్మాణం,పోలవరం పూర్తిచేసే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా సారథ్యంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.యువ మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో రానున్న రోజులు ఆంధ్రప్రదేశ్ ప్రజలు గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నవీన్ చౌదరి,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి,డాన్స్ రెడ్డెప్ప,తమ్మిశెట్టి (బిల్డర్) రామకృష్ణ,ముసలికుంట నాగయ్య,మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి,రాధమ్మ, జాఫరున్నిషా,బైగారి భారతీ నాయుడు,విజయమ్మ, హసీనా,ఆర్ఆర్ వీధి బాబా,జయరాం యాదవ్,జెసిబీ మధుసూదన్ రెడ్డి,పెరవలి మధు,జీవి నాయుడు,జెసిబి వేణు,క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకులు బోనాసి జాన్ బాబు,ప్రశాంత్ నగర్ మస్తాన్,ఇందిరా నగర్ గౌస్,నాయి బ్రాహ్మణ సంఘం మంజునాథ్,రంగస్వామి నాయుడు,బండి పవన్ కుమార్,పూలకుంట్ల హరిబాబు,పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.






# బాల్య వివాహం చేయడం చట్టరీత్యా నేరం

**(మొదటి పేజీ తరువాయి)**శిక్ష పడుతుందని, ప్రతి ఒక్కరు తమ చదువుంచుకోవాలని, ఆడవాళ్లుకు 18సంవత్సరాలలోపు, మగవారికి 21సంవత్సరాలలోపు వివాహం చేయరాదని, అలా చేసినట్లుయితే, వారిలో శారీరక ఎదుగుదల ఉండదని, తద్వారా, వారికి కలిగే సంతానం బలహీనంగా పుట్టడం, వ్యాధి నిరోధక శక్తీ తగ్గడం, అనేక రోగాలు బారిన పడటం వంటి జరుగుతయాన్ని వివరించారు.చిట్లూరు హరిజనవాడ యందు అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో రెడ్స్ ఎన్‌జిఓ, ఎస్. వెంకటయ్య, సమతా ఎన్‌జిఓ అమృత, పంచాయతీ సెక్రటరీ జగదీశ్, గ్రామ సర్పంచ్ రామాంజులు, మహిళా పోలీస్ అధికారి మరియమ్మ పాల్గొన్నారు.

# 15 నుండి సమస్య మీది,, పరిష్కారం మాది,,,



**(మొదటి పేజీ తరువాయి)**పని చేసి టిడిపి నీ బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. మహానాడు సాక్షిగా అన్నమయ్య డ్యాం నిర్మాణ హామీ చాలా సంతోషాన్ని ఇచ్చిందనీ,పార్టీ బలోపేతానికి అన్ని వర్గాలను కలుపుకు పోతామని, కార్యకర్తలకు ఏ ఇబ్బంది ఉన్న ఎల్లపుడు అందుబాటులో ఉంటామని, వైసీపీ కుట్రలో భాగస్వాములు కావద్దనీ ,ప్రతి అవకాశాన్ని నిజమైన కార్యకర్తలకే ఇచ్చేలా చర్యలు చేపడుతున్నామని, వ్యక్తిగత ప్రయోజనాల కన్నా పార్టీ నే ముఖ్యమని, కష్టపడ్డ వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని, వైసీపీ ప్రభుత్వం లో నష్టపోయిన ప్రతి కార్యకర్త సమస్య పరిష్కరించడం మా బాధ్యత అని, అందరం కలిసి పార్టీ నీ బలోపేతం చేద్దాం అని,ఇసుక ఉచితం తో ప్రజలకు మేలు జరిగింది,దీపం పథకం తో మహిళలకు మేలు,తల్లికి వందనం తో ప్రతి కుటుంబానికి మేలు,అతి త్వరలో మహిళలకు ఫ్రీ బస్సు,పెన్షన్ పెంపుతో వృద్ధులు, వికలాంగులకు భరోసా ఇలా ఏడాదిలో అన్ని వర్గాలకు మేలు చేసాం అని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.

# అరాచకాలు చేస్తే అంతం చేస్తాం...!

**(మొదటి పేజీ తరువాయి)**అన్నారు. మా ఆరాధ్య దైవం మల్లయ్య కొండ మహాశివుని పురాతన విగ్రహం మాయం చేసిన ఘనత పెద్దిరెడ్డి కుటుంబానికి దక్కిందన్నారు. ఏడాది కూటమి పాలనలో రోడ్ల మరమ్మత్తులు, సిసి రోడ్లు, గోకుల నిర్మాణాలు, నాబార్డ్, పి ఎం జి ఎస్ వై రహదారులు, జల జీవన్ మిషన్లో తాగునీటి పనులు, తోబాటు 4000 పెన్షన్,ఉచిత దీపం కనెక్షన్లు, అన్నా క్యాంటీన్లు, విద్యుత్ సబ్ స్టేషన్ లు, పాలిటెక్నిక్ కళాశాలలు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ముదివేడు ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, హంద్రీనీవా పనుల వేగవంతం చేసినట్లు చెప్పారు. ఎన్నికల హామీలో సూపర్ సిక్స్ పథకాలలోని తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పంపిణీ తో పాటు ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు సర్వీసు కొనసాగిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. తంబళ్లపల్లెలో వలస పాలకుల కథ ముగిసిందని దొంగ ఓట్ల తో గెలిచిన ఎమ్మెల్యేకి నేను విసిరిన సవాల్ కు సమాధానం లేదని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ కూటమి 30 ఏళ్ల పాలన కొనసాగి రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చి దిద్దడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో తంబళ్లపల్లెను అన్ని రంగాలలో అభివృద్ధి బాట పట్టిస్తానని ధీమాగా చెప్పారు. ఈ విజయోత్సవ ర్యాలీలో నియోజకవర్గ సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ, తరుగు శివారెడ్డి, వై జి సురేంద్ర, క్లస్టర్ ఇన్చార్జిలు బేరి శ్రీనివాసులు, కాలా నారాయణ, దాదం లోకనాథ్ రెడ్డి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, పురుషోత్తం, వీరాంజనేయులు, ఉత్తమ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జగదీష్, సామి రెడ్డి, తెలుగు యువత రాజు, నరసింహులు,జనసేన నాయకులు ఎద్దుల నరసింహులు, రాజారెడ్డి, బిజెపి అధ్యక్షుడు రమణ, శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు, క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

**స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి**

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా కక్షిదారుడైన (1) అరవీటి సతీష్ కుమార్ S/O A . కులశేఖర్ (2) అరవీటి శ్రీనివాసకుమార్ S/O A .కులశేఖర్ డోర్ నెంబర్ 62/36 గాంధీ బజార్, రాయచోటి అన్నమయ్య జిల్లా. అతనికి సంబంధించిన స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్ (1). నెం. 1352 తేదీ : 09-02-1989, (2) నెం.1879 తేదీ : 20.05.1993 (3) నెం. 797 తేదీ : 24-02-1993 S.R.O రాయచోటి. 05.05.2025వ తేదీన రాయచోటి ఎస్బిఐ బ్యాంక్‌నుంచి ఇంటికి తిరుగు వెళ్ళు సమయంలో డాక్యుమెంట్లు పోయినవి.

గమనిక : పై తెలిపిన డాక్యుమెంట్లు దొరికినవారు క్రింది సెల్ నెంబర్‌కు తెలియపరచి తగిన పారితోషకం పొందగలరు.

ఇట్లు : బి. శ్రీనివాస రెడ్డి, M. A., LL.B.,
అడ్వకేట్,రాయచోటి సెల్ : 9885570164

# డీఎస్పీ కార్యాలయంలో రక్తదాతలకు హెల్పింగ్ మైండ్స్ సాల్ట్ఆర్ట్ శుభాకాంక్షలు

**- డిఎస్పీ మహేంద్రను శాలువాతో సన్మానించి,పూలమొక్క ప్రదానం**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** 18 ఏళ్లు నిండిన యువతీ,యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని డి.ఎస్.పి మహేంద్ర,అన్నమయ్య జిల్లా క్రైమ్ సీఐ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో మదనపల్లి డిఎస్పి కార్యాలయం ప్రాంగణంలో సాల్ట్ఆర్ట్ తో ముందస్తు ప్రపంచ రక్తదాతల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.సాల్ట్ఆర్ట్ ను పర్యవేక్షించిన డీఎస్పీ మహేంద్ర,అన్నమయ్య జిల్లా క్రైమ్ సిఐ చంద్రశేఖర్ లు.తదనంతరం డిఎస్పి మహేంద్రను హెల్పింగ్ మైండ్స్ బృందం దుశ్శాలువ కప్పి పూలమొక్క అందించి సన్మానించారు.తమ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను డిఎస్పికు వివరించారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖను సైతం భాగస్వామ్యం చేస్తూ సాల్ట్ఆర్ట్ ద్వారా రక్త దాతలకు శుభాకాంక్షలు తెలుపుతూ జూన్ 13 మదనపల్లి బెంగళూరు బస్టాండులో జూన్ 14 గుర్రంకొండలో,జూన్ 15 ములకలచెరువులో రక్తదాన శిబిరాలతోపాటు ఉచిత రక్త వర్గీకరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు రక్తదానంపై అపోహలు వీడి రక్తదానం చేయడంతోపాటు తమతమ బ్లడ్ గ్రూప్స్ తెలుసుకోవాలని పేర్కొన్నారు.సాల్ట్ఆర్ట్ వేసిన యోధ మార్షల్ ఆర్ట్స్ సతీష్ మాస్టరును ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి డిఎస్పి కార్యాలయ పోలీస్ శాఖ సిబ్బంది పద్మనాభం,ప్రసాద్,శంకర్,రాఘవ,రమేష్ హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్,సికిందర్,సాంబ,చరణ్,గణేష్,గుణ తదితరులు పాల్గొన్నారు.

# మునగసాగు ఆరోగ్యానికి మేలని జీవనోపాధుల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్



**వీరబల్లి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజవర్గం వీరవల్లి మండలం మునగసాగు ఆరోగ్యానికి మేలని జీవనోపాధుల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ గంగార్జున తెలిపారు.అన్నమయ్య జిల్లాలో వీరబల్లి, కే.వి.పల్లి మండలాలలో ఒక మండలాన్ని మోడల్ మండలంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.మండలానికి 100 ఎకరాలు సాగు చేసిన మండలాన్ని మోడల్గా తీసుకొని మునగ ప్రోసోసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి మునగ రైతులకు కావసిన అన్నిరకాల సహకారం పెరియాకులం లోని మునగ వ్యవసాయ సంస్థలతో అందించడం జరుగుతుందన్నారు.మునగ ఆకులతో సుమారు 100 రకాల ఆహార పదార్థాలు తయారై విదేశాలలో మంచి గిరాకీ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏపియం ఖాదర్ వలి,సీసీ లు సుధాకర్,నాగేంద్ర,రైతు సమాఖ్య మండల యాంకర్ పర్సన్ అనిత,అకౌంటెంట్లు రాజు,మరియమ్మ పాల్గొన్నారు.

# కిడ్నాప్ కేసులో ముద్దాయిల అరెస్ట్

**కలకడ,మేజర్ న్యూస్:** కలకడ పోలీస్ స్టేషన్ నందు నమోదు కాబడిన కిడ్నాప్ కేసులో ఆరుగురు ముద్దాయిలను కలకడ ఎస్సై 12 వ తేదీ మధ్యాహ్నం 12.30 %ావీ% గంటలకు గుర్రంకొండ మండలం, కలకడ క్రాస్ వద్ద అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం వాయల్పాడు కోర్టుకు పంపినారు. ఈ కేసులో ఫిర్యాదు కుటుంబ సభ్యులు తన ఆడబిడ్డ భర్త ఏ1 ముద్దాయి వద్ద గతంలో తీసుకున్న డబ్బులు పది లక్షల రూపాయలు ఇవ్వలేదని మరియు డబ్బులు అడిగినందుకు ఏ1 ముద్దాయి చనిపోయిన అమ్మను ఫిర్యాదు కుటుంబ సభ్యులు తిట్టినారనివారిపై ఎలాగైనా కక్ష తీర్చుకోవాలని ఉద్దేశంతో 10.06.2025 వ తేదీ ఏ 1 ముద్దాయి తన అనుచరులైన ఏ2-ఏ6 ముద్దాయిలను వెంటపెట్టుకుని సదరు కేసులో ఫిర్యాదు షేక్ కౌసర్ పెద్ద కుమారుడు తౌనిక్ అలీ కలకడ హెచ్ పి పెట్రోల్ బంక్ వెనకవైపు గల ఎమ్మెస్సార్ ఇంజనీరింగ్ వర్క్స్ నందు పనిచేస్తున్న తౌనిక్అలీని మధ్యాహ్నం సుమారు 2.15 నిమిషాలకు తన అనుచరులతో కలిసి ఒక బొలెరో వాహనంలో వచ్చి కిడ్నాప్ చేసి రాయచోటికి తీసుకువెళ్లి అక్కడ ఎలాగైనా చంపి పగ తీర్చుకోవాలి అనుకునీ తౌనిక్ అలీని విపరీతంగా కొట్టి ఒంటిపై రక్త గాయాలు మరియు మొద్దు గాయాలు కలుగ చేసినారు. సదరు కేసులో ఒక బొలెరో వాహనమును మరియు ఒక బుల్లెట్ మోటార్ సైకిల్ ను మరియు ఒక పల్సర్ మోటార్ సైకిల్ ను సీజ్ చేయడమైనది. ఈ కేసులో ముద్దాయిలుగా 1. షేక్ కాజా, తండ్రి: అబ్దుల్ ఘని. 2. షేక్ సుహేల్, తండ్రి: కరీముల్లా. 3. షేక్ షబ్బీర్, తండ్రి బాసు 4. షేక్ అసాద్ అక్రమ్, తండ్రి: జమలాలుల 5. షేక్ మహమ్మద్ హుస్సేన్, తండ్రి: మహమ్మద్ సాహెబ్ 6. షేక్ ఫాజిల్, తండ్రి: కరీముల్లా, అందరిదీ కొత్తపల్లి రాయచోటి టౌన్ అన్నమయ్య జిల్లా.గా ఉన్నారు.



# రైతు పక్షపాతి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

**-ఘనంగా బిజెపి కిషన్ మోర్చా కార్యవర్గ సమావేశం,,**





**రాయచోటి,మేజర్ న్యూస్:**భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి మాట్లాడుతూ రైతు పక్షపాతిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేరుగాంచారని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, పంట నష్టపరిహారం అందించే ఫసల్ భీమా యోజన, పండించిన పంటకు కనీస మద్దతు ధరలు ప్రకటించడం, సాయల్ హెల్త్ కార్డులు, పండించిన పంటను ఎక్కడైనా అమ్ముకునే మార్కెట్ సౌకర్యం, సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సాహం, డ్రోన్స్ ద్వారా తక్కువ ఎరువులతో పిచికారీ చేయడం, తదితర వ్యవసాయ పథకాలు రైతులకు చేకూరేలా రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో కిసాన్ మోర్చా కమిటీలు నియమించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ రాయలసీమ వెనుకబడిన ప్రాంతం లో మైక్రో మైనర్ ఇరిగేషన్ ద్వారా వర్షం నీటిని నిల్వ చేసే ప్రాజెక్టులు చేపట్టాలని అలాగే ఇక్కడి హార్టికల్చర్ పంటలకు సరైన మద్దతు ధర కల్పించాలని అలాగే సరైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని అలాగే సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సాహకాలు ఉపయోగించుకుని రైతు ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి చంద్ర మౌళి గారు, నంద్యాల పార్లమెంటు ఇంచార్జీ పోతుగుంట రమేష్ నాయుడు గారు, కిసాన్ మోర్చ రాయలసీమ జోనల్ ఇంచార్జీ ఓసూరి కిరణ్ కుమార్ గారు, గ్రామ కమిటీల రాయలసీమ ఇంచార్జీ శరత్ కుమార్ గారు, జిల్లా ప్రధానకార్యదర్శి క్రిష్ణ యాదవ్ గారు, మైనార్టీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ గారు, మనోహర్ గౌడ్ గారు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలకు యుజిసి-అటానమస్ హోదా




**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఉన్న శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నుండి అటానమస్ హోదా లభించింది. 2001లో స్థాపితమైన ఈ కళాశాల 25 సంవత్సరాలుగా సాంకేతిక విద్యా రంగంలో విశిష్ట సేవలందిస్తూ వస్తోంది.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కే. పి. వి. సుబ్బయ్య మాట్లాడుతూ, "నాణ్యమైన బోధన, పరిశోధన అభివృద్ధి, విద్యార్థుల శ్రేయస్సుపై నిరంతర కృషి వల్లే ఈ గుర్తింపు లభించిందని" తెలిపారు. కాగా, కళాశాలకి ఇప్పటికే నాక్ "బిం" గ్రేడ్ వచ్చిందని దీని ద్వారా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుంది తెలిపారు.2025-26 విద్యా సంవత్సరంనుంచి అటానమస్ హోదా అమలులోకి రానున్నది అని మరియు ఈ హోదాతో కళాశాలకు సిలబస్ రూపొందింపు పరీక్షల నిర్వహణ ఫలితాల ప్రకటన మరియు అటానమస్ హోదా ద్వారా పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇండస్ట్రీ ఓరియెంటెడ్ కోర్సులు, నూతన కోర్సులు, మరియు పరిశోధనాధారిత విద్యా విధానాలు అమలులోకి తెచ్చే అవకాశముందని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. సుధాకర్ రెడ్డి వెల్లడించారు.అటానమస్ గుర్తింపు వల్ల విద్యార్థులకు ఉత్తమ నైపుణ్యాలు శాస్త్రీయ అవగాహన అంతర్జాతీయ ప్రమాణాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు, విద్యార్థులు కలిసి పటాకులతో సంబరాలు జరుపుకున్నారు.

# ఉమ్మడి కడప జిల్లా కు ఎంపికైన నందలూరు క్రీడాకారులు




**నందలూరు మేజర్ న్యూస్:** కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఉమ్మడి కడప జిల్లా స్థాయి అండర్ 15 బాలికల క్రికెట్ జట్టు ఎంపిక కు నందలూరు క్రికెట్ సబ్ సెంటర్ నలుగురు బాలికలు ఎంపిక కావడం జరిగింది అని సబ్ సెంటర్ కోచ్, ట్రైనీలు తెలిపారు. ఇందులో విభా స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని పూర్విజా, కేంద్రీయ విద్యాలయంలో చదివే గిప్సిత, వర్షిత, మరియు యశస్వినిలు జిల్లా ఎంపిక జట్టుకు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన్నారు. ఆ విద్యా సంస్థల కరస్పాండెంట్లు సబ్ సెంటర్లో ఇచ్చిన కోచింగ్ ఆధారంగా మా స్కూల్ పిల్లలు జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. నందలూరు లో సబ్ సెంటర్ చేసి పిల్లల ను మంచి క్రీడాకారులు కావడానికి సహకరించిన క్యాడ్ అధ్యక్షులు భరత్ రెడ్డి, కార్యదర్శి రెడ్డి ప్రసాద్, డి.సి.ఓ. ఖాజమైనుద్దీన్లకు ప్రత్యేక దన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కోచ్ గయాజ్, అసిస్టెంట్ కోచ్ ఫిరోజ్ ఖాన్ లోడి, ట్రైనర్ ఏల్చూరి శివకోటీ, క్యూరేటర్ హరి కృష్ణ లు పాల్గొన్నారు.

# లారీ బొలెరో వాహనం ఢీకొని ఒకరు మృతి - ఇద్దరికీ తీవ్ర గాయాలు



**ములకలచెరువు, మేజర్ న్యూస్:**ములకలచెరువు మండలం వేపూరుకోట పంచాయతీ ఆవులవారిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం ప్రమాదం చోటుచేసుకుంది.గొల్లపల్లి నుండి ములకలచెరువుకు టమోటలను తీసుకెళ్తున్న బొలెరో వాహనం అనంతపురం వైపు నుండి మదనపల్లె వైపు వెళ్తున్న లారీ ఢీకొనడంతో భారీ పరిమాణంలో గల పైపులు బొలెరో వాహనంపై పడటంతో ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ఘటనలో కోటావూరు పంచాయతీ పాతకురవపల్లి కు చెందిన బొగ్గల రాజన్న (55) అక్కడికక్కడే మృతి. తీవ్ర గాయాల పాలైన మరో ఇద్దరిని హుటాహుటిన 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.సంఘటనా స్థలానికి ములకలచెరువు పోలీసులు చేరుకుని ప్రమాద ఘటనను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

# సుపరిపాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



## సిద్ధవటంలో తెలుగు తమ్ముళ్లు భారీ కేక్ కటింగ్ – టీడీపీ మండల అధ్యక్షులు, మోహన్ రెడ్డి

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి, ప్రభుత్వం ఏడాది పాలనపై మండల కేంద్రమైన సిద్ధవటం బస్టాండు కూడలిలో గురువారం భారీ కేక్ కట్ చేసి విజయోత్సవ ర్యాలీ అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు జ్యోతి మోహన్ రెడ్డి మరియు మండల క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరథ రామానాయుడు (దశ) వారు మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాలు నయవంచక పాలన వైసీపీ పాలనలో సీసీ రోడ్డు పనులు చేయక గుంతల మయం అయిపోయాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మండలంలో రెండు కోట్ల నిధులతో గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని సూపర్ సిక్స్ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అమలు అవుతాయని సంవత్స రానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, ఆగస్టు నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని , కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానాలన్నీ ఇప్పటికే నెరవేర్చామని , నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఎంతమంది చదువుకునే ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు తల్లికి వందనం అందుతుందని వారన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3000 పింఛను 4000 రూపాయలకు చేసిన ఘనత ఒక కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని దేశంలో ఎక్కడా లేనివిధంగా 4000 పింఛన్ ఇవ్వడం గర్వించదగ్గ విషయమని , వారన్నారు , రాష్ట్రంలో నదుల అనుసంధానంతో ప్రతి రైతుకు సాగునీరు తాగునీరు అందివ్వాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వారి తెలిపారు , పీ 4 సర్వే తో రాష్ట్రంలో నిరుపేదలను గుర్తించి వారిని ధనవంతులు చేయడమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని వారన్నారు , అన్నా క్యాంటీన్ ద్వారా ప్రతి ఒక్కరికి ఆకలి తీర్చడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశమని అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు, గడిచిన ఎన్నికల్లో గత ప్రభుత్వం అరాచకం వల్ల కూటమి ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు అని అన్నారు, సొంత చెల్లెలు, సొంత అమ్మకు, న్యాయం చేయనివాడు, ప్రజలకు ఏం న్యాయం చేస్తారని, గడిచిన ఎన్నికల్లో, ప్రజలు, గత ప్రభుత్వానికి, ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా, తీర్పు ఇచ్చారని, వారన్నారు, మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ బాషా మాట్లాడుతూ ఏడాది పాలనలో తల్లికి వందనం ద్వారా 1 తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఒకే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం ద్వారా ఏటా 15000 వేల రూ, ఏడాది పాలనలో ప్రారంభించడం శుభ పరిమాణం గత వైసిపి ప్రభుత్వం లో అమ్మబడి అంటూ, పిల్లల తల్లిదండ్రుల అకౌంటు జమచేసి ఇచ్చిన డబ్బులు గుంజుకునే విధంగా అక్రమ మద్యం భారీగా రేట్లు పెంచి ఇచ్చిన డబ్బు గుంజుకున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమే అని గడచిన ఐదేళ్ల వైసిపి పాలనలో దౌర్జన్యాలు మోసాలు మహిళలకు అత్యాచారాలు విపరీతంగా జరిగాయని మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు స్వేచ్ఛ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సారథ్యంలో కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ జ్యోతి జగదీశ్వర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మాజీ మండల టిడిపి కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు,సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, మల్లు విజయ భాస్కర్ రెడ్డి, వెంక టేశ్వర్లు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి, వెలు



గుపల్లి సుబ్బారెడ్డి, మండల బీసీ నాయకులు, సిద్దయ్య, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ మాజీ సింగల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి, బోగి వారి పల్లె, మహేశ్వర్ రెడ్డి, బిజెపి నేత భాస్కర్ రెడ్డి టిడిపి వీరనాల రామచంద్రయ్య, మహేశ్వర్ రెడ్డి, గిరీయం నరసింహులు, కాడే రెడ్డయ్య నాయుడు, ఎర్ర నాగు శ్రీనివాసు నాయుడు, కాడే నరేంద్ర భూపతి నాయుడు, నరేష్ నాయుడు, మామిడి వెంకట రమణారెడ్డి,భారీగాతరలివచ్చినయువత, తెలుగు తమ్ముళు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# కలకడ మండలంలో అంబరాన్ని అంటిన కూటమి సంబరాలు



**కలకడ ,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకుకలకడ మండలంలో కూటమి శ్రేణులు కేక్‌కట్‌చేసిసంబరాలుచేసుకున్నారు. ఈ సందర్భంగా కలకడ మండల అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ కూటమి సర్కార్ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల్లో ఇప్పటికే పెన్షన్ పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం పథకం 2 అమలు చేశారని,మరో కీలకమైన తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టారని, ఒకటవ తరగతి నుండి ఇంటర్ ఫస్టియర్ లో చేరే విద్యార్థులకు కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం కోసం అడ్మిషన్లు పూర్తి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు.దాదాపు 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తిస్తుందని ప్రతి విద్యార్థి తల్లుల ఖాతాల్లోకి 15వేల రూపాయలు జమ కానుందని 8745 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీజెడ్పిటిసి తిరుపతి నాయుడు,మాజీ ఎంపీపీ కాంతారావు, మండల క్లస్టర్ ఇంచార్జ్ బరకం శ్రీనివాసులురెడ్డి, బాలయ్య గారి పల్లి సర్పంచ్ విశ్వనాథ నాయుడు, ఎంపీటీసీ చిట్టి (చంద్రమోహన్) మాజీ సర్పంచ్ త్యాగరాజు, కలికిరి మార్కెట్ కమిటీ మెంబర్ అలీ, నాయకులు కోట రమణ, ఆనంద రెడ్డి,ఎనుగొండ ప్రసాద్ నాయుడు, కమల్ నాథ్ మైనార్టీ నాయకులు జిలాని భాష అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమని జయప్రదం చేశారు.

# మదనపల్లి సిడిపిఓగా వై.నాగవేణి బాధ్యతలు స్వీకరణ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి సిడిపిఓగా వై.నాగవేణి బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా తంబళ్లపల్లి నుండి ఆమె బదిలీపై మదనపల్లికి వచ్చారు. మదనపల్లి సిడిపిఓగా పనిచేస్తున్న సుజాత తంబళ్లపల్లికి బదిలీపై వెళ్లారు. అలాగే తంబళ్లపల్లి నుండి నలుగురు, పుంగనూరు నుండి ఒక సూపర్ వైజర్లు ఇ.శ్వేత,ఎం.కళావతి, బి.ధనలక్ష్మి, కె.కుసుమ రాణి,రమాదేవిలు మదనపల్లికి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా గురువారం సిడిపిఓ వై.నాగవేణి మాట్లాడుతూ ఐసిడిఎస్ నియోజకవర్గం పరిధిలో అందరి సూపర్వై జర్లను సమన్వయం చేసుకొని సక్రమంగా కార్యక్రమాలునిర్వహించేవిధంగాపర్య వేక్షిసా మన్నారు.ప్రభుత్వఆదేశాలుమేరకు అంగ న్వాడీ సెంటర్లను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తామని తెలిపారు.అంగన్వాడీల ద్వా రా లబ్ధిదారులకు పౌష్టికాహారం సకాలం లో అందేవిధంగాచర్యలు తీసుకుంటామన్నారు.

# పుల్లంపేట మండలంలో తెలుగుదేశం పార్టీ విజయోత్సవం సభ



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మరియు కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి, ఆధ్వర్యంలో పుల్లంపేట బైపాస్ నందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవములో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని భారీ కేక్ ను కట్ చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అఖండ మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టి ఒక సంవత్సరం పూర్తయిన సంద ర్భంగా ఈ విజయాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమమును చేయ డం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, హాజరై విజయోత్సవాన్ని ఘనంగా జరిపించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుప్రవేశపెట్టినతల్లికివందనంపథకం గురించి చర్చించుకు ంటూ చాలా సంతోషమని వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట తప్పకుండా త్వరలోనే చంద్రన్న రైతుభరోసా కూడా త్వరలోనే ప్రవేశపెడతారని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ జగదీశ్వర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు పోలూరు కృష్ణమ నాయుడు, కేసినేని నారాయణ నాయుడు,వెంకటసుబ్బయ్య యాదవ్, వెంకటరమణ, ఆకేపాటిసుధాకర్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, శంకర్ రెడ్డి,రామచంద్రారెడ్డి,కృష్ణారెడ్డి, విజయ్ కుమార్ చౌదరి,ఆరే జనార్దన్ నాయుడు, మహిళా నాయకురాలు సౌభాగ్యవతి,కర్ణంరాజ, చవన అంజి, బాసినేని మనోహర్ నాయుడు, కాకర్ల ప్రభాకర్ నాయుడు, బలరాంనాయుడు,చంగల్రాయుడుయాదవ్,జీ.కేసుబ్బారెడ్డి, అంజిరెడ్డి, కుప్పాలమల్లి,నరసాపురంసుబ్బన్న,జంధ్యంసుబ్రహ్మణ్యం, నరేష్,చిన్నం శివయ్య, శ్రీరామదాసు చరణ్, బోడగల రమణ,నరేంద్ర, ఇందుకూరి రామ్మూర్తి, మణికంఠ జనసేన నాయకులు పసుపులేటి వెంకటరమణ, రామ్మూర్తి మరియు తెలుగుదేశం పార్టీనాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పీలేరు నియోజకవర్గంలో అంబరాన్ని అంటిన సంబరాలు

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకుపీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి సర్కార్ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల్లో ఇప్పటికే పెన్షన్ పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం పథకం 2 అమలు చేశారని, మరో కీలకమైన తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టారని, ఒకటవ తరగతి నుండి ఇంటర్ ఫస్టియర్ లో చేరే విద్యార్థులకు కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం కోసం అడ్మిషన్లు పూర్తి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నిధులు జమ చేయ నున్నట్లు తెలిపారు.దాదాపు 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తిస్తుందని ప్రతి విద్యార్థి తల్లుల ఖాతాల్లోకి 15వేల రూపాయలు జమ కానుందని 8745 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేశారు.



# సుపరి పాలన ఏడాదిలో ఎన్నో మైలురాళ్లు

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు - ఏడాది పాలన సంబరాల్లో మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు





**వీరబల్లి మేజర్ న్యూస్ :** వీరబల్లి మండలంలో సుపరిపాలన ఏడాదిలో ఎన్నో మైలు రాళ్ళను దాటి ముందుకు సాగుతున్నామని మండల టిడిపి అధ్యక్షులు ఎం భాను గోపాల్ రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో తెలుగు దేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఏడాది పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడు తోందని తెలియజేశారు. చంద్రబాబు గారి సమర్ధ పాలన, పవన్ కళ్యాణ్ తోడ్పాటు కేంద్రం సహ కారంతో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పయనంలో సాగుతుందని చెప్పారు. నాయకులు కార్యకర్తలు కూటమి ప్రభుత్వ పరిపాలనపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రెడ్డిప్ప రెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ రామ్మోహన్ రెడ్డి, నాగసుబ్బయ్య నాయుడు, జయరామ్ యాదవ్ ,మాజీ సర్పంచ్లు వెంకటరామరాజు, మల్లికార్జున యాదవ్ ,జనసేన, బిజెపి మండల కన్వీనర్లు వెంకటేష్ ,అనంతరాజు గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్న మల్లయ్య యాదవ్ ,ప్రసాద్ రాజు, శివకుమార్ నాయుడు, రాజారాజు , భాస్కర్ రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు నాగ సుబ్బమ్మ, యువ నాయకులు నేతి రమేష్ బాబు,దస్తగిరి,గంగయ్య, సీతారామరాజు, నాగప్ప నాయుడు, వీరామృత నాయుడు, ధర్మారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, బిజెపి నాయకులు నరేంద్ర గౌడ్, సాయి రాజు, చాన్ భాషా, మహేష్, వెంకటరమణ,సుబ్బరామ,చంద్రశేఖర్ రాజు ,నాని రాయల్, బాలరాజు ,మధురాజు ,లక్ష్మిరెడ్డి, రమణ నాయుడు, సిద్దిరాజు,సుధాకర్ ,రా మ్మోహన్, భాస్కర్, పవన్ కళ్యాణ్, రఫీ ,రమణ, అలీ బాబు, అబ్బాయ, నాగరాజా, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట మండల పరిధిలోని టిడిపి నేతలు సంబరాలు

**ఒంటిమిట్ట, మేజర్న్యూస్ :** ఒంటిమిట్ట తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో గురువారం రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయం వెనుక గల టిడిపి జెండా వద్ద సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఏడాది పాలనపై విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, వృద్ధాప్య పింఛన్ల పంపిణీ హామీలను నెరవేర్చారన్నారు. ప్రస్తుతము తల్లికి వందనం పథకం కింద ఒక్కో పిల్లవాడికి 15వేల రూపాయల చొప్పున ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పించడం జరు గుతుందని వారు వెల్లడించారు. అన్ని హామీలను నెరవేరుస్తూ అన్ని రాష్ట్రాలలో కెల్లా తెలుగుదేశం



ప్రభుత్వం ముందంజలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కార్యదర్శి రాష్ట్ర బి రామదాసు, బీసీ సెల్ టిడిపి అధ్యక్షులు ఎన్ వి రమణ, మండల ఉపాధ్యక్షులు మౌలాలి, మాజీ సర్పంచ్ భాష, మండల తెలుగు రైతు అధ్యక్షులు చామసుబ్బారెడ్డి,ఒంటిమిట్టగ్రామకమిటీ అధ్యక్షులు పి సుబ్బరాయుడు, మండల ప్రధాన బీసీ సెల్ కార్యదర్శి మాజీ సర్పంచ్ నర్సింలు లక్ష్మిరెడ్డి, పెన్న పేరూరు సర్పంచ్ లక్ష్మీనరసయ్య, చంద్రపాలెం చిన్నారి, కాటిక వెంకటరమణ, అప్పయ్య, ఐవా రయ్య, శివ, రమేష్, వెంకట సుబ్బ య్య, శ్రీని వాసులు, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ శ్రీహరి, కూటమి నాయకులు చెరువు చైర్మన్ గంగిరెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు, రామ సుబ్బారెడ్డి, ఒంటిమిట్ట నాయకులు ఏవిసుబ్బయ్య, రాజారెడ్డి, రామాంజనేయులు, కత్తి ఐవరయ్య, కత్తి చంద్ర, నరసింహులు, విష్ణు, నాగరాజా, మస్తాన్, శివశంకర్, శంకర్ రాజు, ప్రసాద్, శివ, పుల్లయ్య, రాయిని వెంకటరమణ, పెంచలయ్య,నరసయ్య, వెంకటసుబ్బయ్య, నరేష్, రోశయ్య, మల్లేశు యాదవ్, పిచ్చి యాదవ్, నాగరాజు, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమంతో రాష్ట్రం ముందుకు వెళ్లాలంటే చంద్రబాబుతోనే సాధ్యం

**రామాపురం,మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రం లోఅభివృద్ధి సంక్షేమం రెండు జరగాలంటే చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని రామాపురం మండల టిడిపి నాయకులు రమేష్ రెడ్డి, గాలివీటి సురేందర్ రెడ్డి, ఆగ్రో వెంకట్రాంరెడ్డి, భవనం వెంకటరామిరెడ్డి, అంజనా రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు వెంకటరమణ లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సంద ర్భంగా మండల టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్య కారణంగా ఎంతో వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం తో ముందుకు నడవా లంటే ఒక చంద్రబాబు నాయుడు తోనే అవుతుం దనిమనప్రియతమముఖ్యమంత్రిఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా సూపర్ సిక్స్ పథకాలలో 3000 నుండి 4000 రూపాయలు పింఛను,ఉచిత



గ్యాస్ సిలిండర్, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, అమలు చేసి త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళ లకు ఉచిత బస్సు పథకాలను కూడా అమలు చేస్తున్నారు. మరోపక్కఇంతవరకుమన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకపోవడంతో అమరావతిలో త్వరిత గతిన అమరావతి నిర్మాణం పోలవరం నిర్మాణాలను పూర్తి చేయడానికి కంకణం కటు ్టకున్నారన్నారు. ఇంకా నాలుగు సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలతో దిగ్విజయంగా పాలన చేసు కుంటూ 2029 లో కూడా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటాడని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలోనెరసుపల్లి సహదేవరెడ్డి, దేవదర్శన్ రెడ్డి పట్టాభి రెడ్డి, సూరం శివారెడ్డి, ప్రదీప్ రెడ్డి, రామానుజన్ రెడ్డి,దేరంగుల శీను, కొవ్వూరు లక్ష్మిరెడ్డి, సరస్వతి పల్లి సర్పంచ్ మునీర్, ధనం జయ్,ఎమ్విరాజు,మదన,ు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసంలో ఉత్తమ మార్పు తీసుకురావడమే లక్ష్యం...నిశ్చల్ నాగిరెడ్డి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ చేసిన నిశ్చల్ నాగిరెడ్డి



**చిన్నమండెం మేజర్ న్యూస్:** చిన్నమండెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రి అందిస్తూ స్కూల్ కిట్లు పంపిణీ చేశారు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు, టిడిపి యువ నాయకుడు నిచ్చల్ నాగిరెడ్డిఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుబుక్స్, పెన్సిల్ బాక్సులు, వాటర్ బాటిల్స్ వంటి ఉపకరణాలు అందజేశారు. విద్యార్థుల అభ్యాసంలో ఉత్తమ మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని, గ్రామీణ విద్యకు తోడ్పాటుగా ఇటువంటి సేవా కార్యక్రమాలు ముమ్మరం చేస్తామని నిచ్చల్ నాగిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, అధ్యాపకులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, పలు వురు టిడిపి కార్యకర్తలు పాల్గొని నిశ్చల్ నాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంగనవాడీ కేంద్రాలలో ఘనంగా అక్షరభ్యాసం

– సిడీపీఓ భాగ్యమ్మ వెల్లడి




**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట ఐసిడి ఎస్ ప్రాజెక్టు పరిధిలోని మొత్తం 71 అంగన్వాడి కేంద్రాలలో గురువారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించినట్లు సిడిపిఓ భాగ్యమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 సంవత్సరాలు నిండిన మరియు సెప్టెంబర్ మాసానికి 3 సంవత్సరాలు పూర్తయ్యే పిల్లలకు కూడా ప్రీస్కూల్ ఎన్రోల్మెంట్ చేయించి వారందరి చేత అక్షరాభ్యాస కార్యక్రమం చేయించడం జరిగిందన్నారు. ప్రీస్కూల్ ప్రాముఖ్యత,సిలబస్,పిపి1,పిపి2 పుస్తకాలగురించిఅవగాహనకల్పించారు. తల్లులు వారి పిల్లలకు అంగన్వావాడి కేంద్రాలకుపంపించాలనితెలియజేశారు. బి.కొత్తకోటలోని7కేంద్రాలలో అక్షరా భ్యసంకార్యక్రమందిగ్విజయంగాజరిగింది. కార్యక్రమంలో సూపర్వైజర్ జి. హిజాద్ప్యారీ,ఏఎన్ఎంలు,అంగన్వాడికార్యకర్తలు,పిల్లలతల్లులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనకాయలు పంపిణీ

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజనుకుగాను మండలంలోని రైతులకు గురువారం సబ్సిడీ వేరుశనగకాయలను సచివాలయ వ్యవసాయ అధికారి రాజేంద్ర టిడిపి నాయకులు గంజి మోహన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంజి మోహన్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. రైతులకు సకాలంలో సబ్సిడీరుణాలు,సబ్సిడీ విత్తనాలు అందజేస్తుందన్నారు. సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సచివాలయ వ్యవసాయ అధికారి రాజేంద్ర మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకం ఈనెల 20వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని,కావున రైతులందరూతమపరిధిలోనేరైతుసేవాకేంద్రాలలో ఈ-కేవైసీ చేసుకోవాల న్నారు. ఈకేవైసీ నమోదు చేసుకొని రైతులకు నగదు జమ కాదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాసిర్ హుస్సేన్,దేగానిపల్లి చంద్రశేఖర్ రెడ్డి,ఆదినారాయణ,దొరస్వామి రెడ్డి,నసీర్, ప్రభాకర రైతులు పాల్గొన్నారు.



# అటవీ శాఖ చట్టాన్ని గాలిలోకి వదిలేసిన ఫారెస్ట్ అధికారులు

### తూతూ మంత్రంగా మండల ఫారెస్ట్ అధికారుల పనితీరు



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రం నుండి రాయచోటి ప్రాంతానికి మధ్యాహ్నంలో సమయంలో అక్రమంగా తరలిస్తున్న కలపను గుర్తించవలసిన అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం చూస్తుంటే కలపను తల్లిస్తున్న దుండగులకు సహకరిస్తున్నారని మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో మండల వ్యాప్తంగా బీట్ ఆఫీసర్లుగా పనిచేస్తున్న కొందరు అక్రమంగా కల్పను తరలిస్తున్న అక్రమార్కులకు వెన్నుదున్నగా నిలిచి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని విశ్వసనీయ సమాచారం. ఈ అక్రమ రవాణా పై ఉన్నత స్థాయి అధికారులను అడగగా ఇలాంటి అక్రమ రవాణా కల్పన మేము ప్రేరేపించమని అలా చేస్తున్న అధికారులపై మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని అటువంటి వారిని క్షమించే ప్రసక్తే లేదని తెలియజేశారు. అంతేకాకుండా మధ్యాహ్న సమయంలో ఫారెస్ట్ అధికారులకు లంచాలు ఇచ్చామంటూ అక్రమంగా కలపను రవాణా చేస్తున్న వ్యక్తులు చెప్పడం గమనార్హం.




# మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఎక్సస్లిప్స్ -2కే25





**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ వారు (ఎక్సస్లిప్స్ -2కే25) కార్యక్రమాన్ని గురువారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.ఆదిత్య రతన్,కస్టమర్ రిలేషన్ షిప్ మేనేజర్ అండ్ హెచ్.ఆర్,ఎత్నున్,బెంగళూరు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యాపార విజయానికి కస్టమర్ సంతృప్తి ఎంతో కీలకమని, కస్టమర్‌తోదీర్ఘకాలిక సంబంధాలు ఏర్పరచుకోవడమే కస్టమర్ రిలేషన్ షిప్ మేనేజిమెంట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.నేటి పోటీపూరిత వ్యాపార ప్రపంచంలో,కస్టమర్ రిలేషన్ అనేది మార్కెటింగ్ రంగంలో అత్యంత కీలకమైన అంశంగా మారిందని,దీని ద్వారా సంస్థలు తమ కస్టమర్లకు మెరుగైన సేవలను అందించడమే కాకుండా,వారి అభిరుచులు,అవసరాలు,కొనుగోలు ప్రవర్తనలను విశ్లేషించగలిగి కస్టమర్లతో సుదీర్ఘ సంబంధాలు నిర్మించగలుగుతారన్నారు. ప్రస్తుతం మార్కెటింగ్ రంగంలో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు అందు బాటులో ఉన్నాయని,క్రమశిక్షణతో ఉంటూ కష్టపడి చదువుకునే విద్యా ర్థులకు మంచిభవిష్యత్‌ఉంటుందని ఆయన అన్నారు.ముఖ్యంగా గ్రాడ్యుయేషన్ స్థాయి అభ్యర్థులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్న కోర్సు ఎంబీఏ అని,ప్రపంచదేశాలలోఏకంపెనీ అయిన కూడా ఎం.బి.ఏ గ్రాడ్యుయేట్ అవసరమని,బ్యాంకింగ్,ఆర్థిక సేవలు,ప్రభుత్వ రంగం, ఇన్సూరెన్స్ మొదలైనఎన్నోరంగాలలోఉద్యోగఅవకాశాలుమెరుగుగాఉన్నా యన్నారు. ఈకార్యక్రమంలోకళాశాలవైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, డాక్టర్ కల్పనా విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లి గ్రామములో బడికి తాళాలు వేసిన గ్రామస్తులు




**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలోని చిన్న కొత్తపల్లి గ్రామంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. పాఠశాల గేటు వద్ద బైఠాయించారు. గత ఏడాది ఒకటో తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు తరగతులు నిర్వహించే వారిని, ప్రస్తుతం ఐదు తరగతులకే కుదించడం పట్ల గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పాఠశాలలో ఉన్న పిల్లలను ఇతర పాఠశాలకు ఎలా కలుపుతారని, దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలలకు వెళ్లేటప్పుడు ఏవైనా ప్రమాదాలు సంభవిస్తే ఎవరు జవాబుదారి అని ప్రశ్నించారు. చిన్న కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 115 మంది విద్యార్థులు ఉండేవారని అన్నారు. చిన్న కొత్తపల్లి ప్రాథమికోన్నతపాఠశాల దాదాపు 70 సంవత్సరాల నుండి ఉన్నదని అన్నారు. ఏళ్ల తరబడి ఉన్న తరగతులను తొలగిస్తే ఊరుకునేది లేదని, ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ నేపథ్యంలోస్కూలు యాజమాన్య చైర్మన్ గౌతమి రాజేష్ శ్రీకాంత్ సుబ్బయ్య గ్రామస్తులు మూకంబడిగా పాఠశాల వద్దకు వెళ్లి గేటుకు తాళాలు వేసి నిరసన వ్యక్తి తిరిగి 8 తరగతులు నిర్వహించాలని నినాదాలు చేశారు. కనీసం ఏడవ తరగతి వరకైనా తరగతులను నిర్వహించాలని, లేకపోతే పాఠశాలకు పిల్లలను పంపించమని, టీసీలు కూడా తీసుకోమని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల తాసిల్దారు దామోదర్ రెడ్డి, డీఈవో శంషుద్దీన్, డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి, ఎంఈఓ జి వెంకటసుబ్బయ్య , స్కూల్ హెడ్మాస్టర్, ఒంటిమిట్ట ఇన్చార్జి ఎస్సై రఫీ, ఒంటిమిట్ట పోలీసులు రంగ ప్రవేశం గావించారు. ఎంత నచ్చ చెప్పినప్పటికిని వారు వినకపోవడంతో అధికారుల దృష్టికి సమస్యను తీసుకుపోతామని వారికి హామీ ఇచ్చారు. ఒంటిమిట్ట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, గ్రామస్తులు అధికారులతో చర్చలు నిర్వహించారు. పాఠశాలలో తిరిగి తరగతులను ఏర్పరిచే వరకు తమ పిల్లలను పాఠశాలకు పంపించమని తెగేసి చెప్పారు.

# సామూహిక అక్షరాభ్యాసంతోనే అంగన్వాడీ కేంద్రాలు బలోపేతం



**పీలేరు మేజర్‌న్యూస్ :** ఎర్రం రెడ్డి గుట్ట అంగన్వాడి నందు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల సూపర్వైజర్ స్వరూప మేడం హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అక్షరాభ్యాస కార్యక్రమం వలన అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ శాతాన్ని పెంచడమే కాకుండా పిల్లల్లో ఉన్న నైపుణ్యతను పెంపొందించడానికి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా అంగన్వాడీ కేంద్రంలోనే ప్రీ ప్రైమరీ విద్యాభ్యాసం నేర్చుకునే విధంగా అంగన్వాడీ కార్యకర్తలకు తగు శిక్షణలో ఇచ్చి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయి అని పిల్లల తల్లులకు మరియు అంగన్వాడీ కార్యకర్తలకు గ్రామ పెద్దలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కే చిన్నమ్మ మరియు కళావతి,లక్ష్మి దేవి, శాంతా,రోజా, గౌస్నిసా, స్వర్ణ, సాహితీ, అఖిల, లీల తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ చేసిన నిశ్చల్ నాగిరెడ్డి

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలంలోని పడమటి కోన గ్రామం బొర్రెడ్డి గారి పల్లెలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు స్కూల్ కిట్లు (బ్యాగులు, పుస్తకాలు, పెన్సిళ్లు, వాటర్ బాటిల్స్)ను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి గారు పంపిణీ చేశారు.పిల్లల విద్యా అభివృద్ధికి మద్దతుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని నిశ్చల్ నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆయన సేవను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామస్థులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి ఆలయానికి విరాళం అందించిన మంత్రి సోదరుడు

### టీడీపీ నాయుకులు డా.మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం మేజర్ న్యూస్ :** బోనమాల్లా(గ్రా) కంకిటివాండ్లపల్లిలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయానికి గ్రామ ప్రజల తోడ్పాటుతో గ్రామ పర్యటనలో భాగంగా స్వామి వారి ఆలయానికి 20,000 రూపాయలు గుడి అభివృద్ధి కొరకు ఆలయ కమిటీ సభ్యులకుతనవొంతుసహాయముగా అందజేశారు. ఈ కార్యక్రమంలోపలువురుటిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటిమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు

**కెవిపల్లి మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం, జనసేన,బీజేపీకూటమిప్రభుత్వంఏర్పడి ఒకసంవత్సరంపూర్తిఅవుతున్నసందర్బంగాకె.వి పల్లి మండల అధ్యక్షురాలు గీతాంజలి అధ్యక్షతన తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కేక్‌కటింగ్ చేసినమండల నాయకులు, గ్రామపార్టీనాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న కూటమి ప్రభుత్వం



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.

**– టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ – రాచవేటివారిపల్లెలో రైతులకు సబ్సిడీ వేరుశనగ కాయలు పంపిణీ**

గురువారం రాచవేటివారిపల్లెలో రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనకాయలను స్థానిక టిడిపి నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్.జే.వెంకటేష్ మాట్లాడుతూ ఓవైపు రాష్ట్ర అభివృద్ధి,మరోవైపు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు.ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్రంలో పరిస్థితులను చక్కపెట్టేందుకు ఆయనకు ఏడాది పట్టిందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు.ఇప్పటికే పెన్షన్ల పెంపు,అన్నా క్యాంటీన్లు,సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు,మెగా డీఎస్సీ వంటి పథకాలను అమలు చేయడం జరిగిందని,జూన్ మాసంలో తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,ఆగష్ట్ మాసంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు.ఇక అభివృద్ధి విషయానికొస్తే ప్రజా రాజధాని అమరావతి,ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పనులను కేంద్ర ప్రభుత్వం సహకారంతో ముందుకు తీసుకెళుతున్నామన్నారు.కేంద్రంలోని బిజెపి సహకారంతో రాష్ట్రం అన్నిరంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందోన్నారు. ఏరువాక ప్రారంభమైన వెంటనే రైతులకు సబ్సిడీ వేరుశనగకాయలుఅందజేసిఖరీఫ్‌సాగుకిశ్రీకారం చుట్టిందన్నారు.కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌మధు,గ్రామకమిటీఅధ్యక్షులు మల్లికార్జున, నరసింహా రెడ్డి,సదాశివా రెడ్డి,మనోహర్ రెడ్డి,శంకర, ఉదయ్ కుమార్,పిల్లి రవి,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బత్యాల ఆధ్వర్యంలో విజయోస్తు సంబరాలు

**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో కూటం ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా గురువారం నాడు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు రైల్వేకోడూరు పట్టణంలోని ఆయన కార్యాలయం నందు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి విజయోస్తు సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భాగస్వామ్యంతోప్రధానినరేంద్ర మోదీ సహకారంతో ఏర్పడిన ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధితో పాటు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తు అనేక సమస్యలను, ఆర్థిక సవాళ్లను దాటుకుని ప్రభుత్వం ఏర్పడిన నాటినుండే దేశంలో ఎక్కడా లేనివిధంగా 3000 ఉన్న పెన్షన్లను 4000 చేయడం అంగవైకల్యం ఉన్న వారికి 6000 మరియ శాశ్వతంగా బెడ్ రెస్ట్ లో ఉన్నవారికి 15000 రూపాయలు పెన్షన్లు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కు తుందని అన్నారు .రైల్వేకోడూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వం నుండి పెన్షన్ కు అర్హులైనప్పటికి పెన్షన్ రాని 207 మంది వితంతువులకు 1000 రూపాయలు చొప్పున నా సొంత నిధులతో ఏప్రిల్ నెల నుండి ఇప్పటికీ కూడా నేను వారికి ఆర్థిక సాయం చేస్తున్నామని., వారిలో 17 మందికి భర్త పెన్షన్ ట్రాన్స్ఫర్ చేయడం వల్ల పోయిన నెల నుండి వారికి పెన్షన్ అందుతుందని కొత్త పెన్షన్లను



ప్రారంభించి అర్హులైన వారందరికీ పెన్షన్ అదే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మొన్న రేషన్ షాపులు పునఃప్రారంభించి రేషన్ బియ్యం వద్దను కున్నవారికి ప్రభుత్వం నిర్ణయించిన రేటుతో డబ్బును కూడా తీసుకొని వారికి నచ్చిన వస్తువులు తీసుకోవడానికి ఈ ప్రభుత్వం వెసులుబాటు కూడా కల్పించిందని బత్యాల తెలియజేశారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఐదు రూపాయలకే పేదల కడుపు నింపడానికి అన్న క్యాంటీన్లను ప్రారంభించారని., దీపం-2 పథకం కింద ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందజేశారని., ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మంది పిల్లలకి ఈరోజు తల్లికి వందనం పేరుతో ఒక్కొక్క పిల్లవాడికి 15000 చొప్పున విద్యార్థుల చదువులు కోసం పల్లి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని., ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తెచ్చిందన్నారు. మెగా డిఎస్సీతో టీచర్ ఉద్యోగాలు పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు పడ్డాయని ఈ నెల లోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సాయం అందిస్తూ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేకార్యక్రమం చేపట్టారని, రాజధాని నిర్మాణం, పోలవరం పనులు ప్రారంభించారని ప్రజల ఆశీర్వాదబలంతోరాబోయేరోజుల్లోమరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చెట్లు పెంచుదాం మానవ మనుగడ సాధిద్దాం



**సంబేపల్లి మేజర్ న్యూస్:** మానవాళి మనుగడకు ప్రాణాధారమైన చెట్లను ప్రతి ఒక్కరూ పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని చప్పిడి పద్మజ అన్నారు. పాఠశాల ప్రారంభం సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్ల నరికివేతతో వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ పెరిగి ఓజోన్ పొర దెబ్బతింటుందని తెలిపారు. బీడు భూముల్లో బంజరు భూముల్లో ప్రభుత్వ భూముల్లో ఖాళీ ప్రదేశాలలో మొక్కలు పెంచాలన్నారు. మొక్కల పెంపకం తోని పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. మొక్కల్ని రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు తమ ప్రతి పుట్టిన రోజుకు ఒక మొక్కను నాటి దాన్ని పెంచి పోషించాలన్నారు.

శ్రీ రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్‌లు అందజేత : పాఠశాల ప్రారంభమైన మొదటి రోజే విద్యార్థులకు శ్రీ రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని సమీప నివాస ప్రాంతాల్లో ఉన్న తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చిదంబర్ రెడ్డి, శేషారెడ్డి, బి ఎస్ పద్మావతి, నాగేశ్వర నాయక్, రామలింగారెడ్డి, ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

**కలికిరి మేజర్‌న్యూస్:** కలికిరి 1, 2 సచివాలయ పరిధిలో మూడు సంవత్సరముల పూర్తి చేసుకున్న పిల్లలకు సామూహికంగా అక్షరాభ్యాసం కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు ఆరు రకాల అభివృద్ధులు జరగాలని ఆటపాటల ద్వారా విద్యను అందించడం ద్వారా వారికిశారీరకంగా,మానసికంగా,సామాజికంగా,భావోద్వేగ సృజనాత్మక అబివృద్ధిలోబిడ్డభవిష్యత్తుబావిభారతపౌరులుగా మంచిగా ఎదగటానికి అంగన్వాడి విద్య అవసరం అని ప్రభుత్వము భావించి ఈ సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంనిర్వహించడంజరిగిందనిసూపర్వైజర్ అరుంధతి అన్నారు. కార్యక్రమంలో కలికిరి ఒకటి, రెండు సచివాలయాల అంగన్వాడి టీచర్లు, మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలు, వారి తల్లులు హాజరుకావడమైనది.



# మెప్మా కార్యాలయాన్ని ప్రారంభించిన డిఆర్ఓ



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో గురువారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా ప్రాజెక్ట్) డైరెక్టర్ వారి కార్యాలయాన్ని డిఆర్ఓ మధుసూదన్ రావు ప్రారంభించారు. మన రాష్ట్రంలో నూతనంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం అయినందున రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన వేడుకలను పురస్కరించుకొని వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో భాగంగా కొత్తగా ఏర్పడిన అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన మహిళ స్వశక్తి భవనం యందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్ఓ గురువారం ఉదయం 11:30 గంటలకు నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు మెప్మా ప్రాజెక్టు ఆఫీసు వైయస్సార్ కడప జిల్లా నుండి పరిపాలన సాగుతుండేదన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి మెప్మా కార్యక్రమాలను కూడా ఈ జిల్లా నుండి జరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వాసుబాబు మాట్లాడుతూ మెప్మా ఆఫీసు ఇక్కడకు రావడం వలన పట్టణంలోని పేదలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందించే అవకాశం ఏర్పడిందని, ఈ మేరకు మహిళలకు లబ్ధి చేకూరే విధంగా కార్యక్రమాలు అమలు చేయాలని మెప్మా సిబ్బందికిసూచించారు.ఈకార్యక్రమములో రాయచోటి, మదనపల్లె, రాజంపేట మెప్మా సిబ్బంది స్వయంసహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# అగమ్యగోచరంగా ఉన్న మినీ గోకులాలు

– మినీ గోకులం బిల్లుల కోసం పడిగాపులేనా..! – కుదేలవుతున్న అన్నదాతలు.. మోక్షం ఎన్నడో..

**వీరబల్లి ,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజవర్గం వీరబల్లి మండలంలో ఆంధ్రప్రదేశ్ ,ప్రభుత్వ ఆదేశాల కు అనుగుణంగా నిర్మించిన మినీ గోకులాల (పశు షె) పరిస్థితి అగమ్యగోచరం ఉంది అని నిర్మాణం పూర్తిచేసిన రైతులు తమ బిల్లుల కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్నట్లు తెలిపినారు. ఉపాధి హామీ పథకం కింద ఈ షెడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, నిర్మాణం పూర్తయిన తర్వాత బిల్లుల చెల్లింపులో ఆలస్యం జరుగుతోంది. వీరబల్లి మండలంలో 24 మినీ గోకులాలు మంజూరయ్యాయి,వాటిలోఅన్నినిర్మాణం పూర్తయి నప్పటికీ బిల్లులు ఇంకా చెల్లించలేదు. రైతులు అప్పు చేసి మరి నిర్మాణం చేశారు, వడ్డీలు కట్టలేక కూదెలు అవుతున్న అన్నదాతలు. రైతులు బిల్లుల కోసంమండలకార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, అధికారులు నిధుల విడుదలపై స్పష్టత ఇవ్వడం లేదు.పట్టించుకునే నాథుడే లేడా మాకు పడిగా పులు తప్పవా అంటున్న అన్న దాతలు. రైతులు



తమ ఆర్థిక భారం తగ్గించేందుకు మరియు పశు వులకు సురక్షి తమైన వసతి కల్పించేందుకు మినీ గోకులాలు నిర్మించారు. అయితే బిల్లుల చెల్లిం పులో ఆలస్యం వల్ల వారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పం దించి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వీరబల్లి మండలంలో మినీ గోకులం పథకం కింద లబ్దిదారులకు పంపిణీ చేసిన పశువుల కాపరుల శాలల (షెడ్లు) బిల్లులు ఇప్పటికీ చెల్లించకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిల్లు రాబడిఆలస్యంవల్లఅప్పులుచేసి పనులు ముగించిన లబ్దిదారులు వడ్డీల భారం మోయాల్సి వస్తోంది. ఏడు నెలల క్రితమే పనులు పూర్త య్యాయి. ఇప్పటికీ బిల్లులు రాలేదు. మేము అప్పులు చేసి నిర్మించాం. ఇప్పుడు వడ్డీలకు వడ్డీలు పెరుగుతు న్నాయి. భూమయ్య.. బిల్లులు వస్తాయని ఆశించి పని మొదలు పెట్టాం. పనులు పనుల పూర్తై చాలా కాలంఅయ్యింది. అధికారులు స్పందిం చడంలేదు. బోడివారిపల్లె లబ్ధిదారి శాంతమ్మ.మిని గోకులం బిల్లుల విషయమై ఎపివో లావణ్యను వివరణ కోరగా జూన్ నెల చివరి కళ్ళ అన్ని బిల్లులు పడతాయి అని తెలపడం జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు నిబద్ధతగా అమలవు తున్నా యని అధికారుల మాటలు ఉంటే, వాస్తవానికి ఇది విరుద్ధమని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలని, అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రావాలని డిమాండ్ చేస్తున్నారు.

# కొత్త ఇల్లు కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులు

**వీరబల్లి ,మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం కొత్త ఇంటి కోసం ఎదురుచూస్తున్న మట్టి ఇళ్ల,రేకుల ఇండ్ల ప్రజలు వీరబల్లి మండ లంలోని రెండు నెలల క్రితం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద వీరబల్లి మండలంలోని 12 గ్రామ పంచాయతీ లోని ప్రజలు సొంత ఇంటి కోసం కూటమి ప్రభుత్వం లో ఈ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటి కోసం దరఖాస్తులు చేసుకున్నారు.కానీనేటికీఇంతావరకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద అప్లయ్ చేసిన లబ్దిదారుల జాబితా రాక సొంత ఇంటి నీ కట్టించూ కొనేందుకు ప్రజలు ఎదురుచూస్తు న్నారు.ఈనెలలో వర్షాలు మొదలై దంచి కొడుతుండడంతో ఇండ్లు లేనివారు, మట్టి ఇళ్ల వారు,గోడలు నేర్రలు భారిన ఇండ్ల వారు ప్రభుత్వ ఇండ్ల కోసం ఎదురుచూ స్తున్నారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వం కంటే ఈ తెలుగు దేశం,జనసేన,బి. జె. పి కూటమి ప్రభుత్వం లు ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంవత్సరం ఇవ్వబోయే కొత్త ఇండ్లకు మూడు నర నుంచి 5లక్షల రూపాయల వరకు నగదును మన సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇస్తారని ఇది ప్రజల పక్షాన ఉన్న ప్రభుత్వం అని కాబట్టి ఈ సారి కొత్త ఇండ్లకు మూడు నర లక్షల నుంచి దాదాపు 4లక్షల వరకు ఇంటికి ఇస్తారని గ్రామాల్లోని ప్రజలు పేర్కొంటు న్నారు.కనుక ఈ సారి మే నెల లోనే వర్షాలు కురవడంతో కొత్త ఇండ్ల ను కట్టుకొనుటకు దరఖాస్తు దారు లు కొత్త ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారు.



## కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా టీడీపీ నేతల సంబరాలు

**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా గురువారం టీడీపీ నేతల సంబరాలు చేసుకున్నారు. రాజంపేట పట్టణంలో ని ఆర్ అండ్ బి బంగ్లాలో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యం వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు కేక్ కట్ చేసి, స్వీట్ పంచుకున్నారు. నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటలో టిడిపి నాయ కులంతా ఒకటేనన్నారు. వర్గాలు లేవన్నారు. రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నారాలోకేష్అని అన్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఏకైక షైనింగ్ స్టార్ గార్లపాటి ఫినిహాస్

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచాడు. 2025లో 10వ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించిన ఏకైక విద్యార్థిగా గార్లపాటి ఫినిహాస్ నిలిచారు. ఈ మేరకు ఇటీవల రాయచోటి జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఛామకూరి చేతుల మీదుగా షైనింగ్ స్టార్- 2025 ప్రశంసా పత్రాన్ని,20వేల రూపాయలు నగదును అందు కున్నారు. ఈ మేరకు గురువారం పాఠశాల పున ప్రారంభం సందర్భంగా ప్రధానోపాధ్యారాలు భారతి గార్లపాటి ఫినిహాస్ ను అభినందించారు. పాఠశాల లోని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన మార్కులతో విజయాలను సొంతం చేసుకోవాలని కోరారు.ఇంకా ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బి. శేషగిరి, ఎస్.వి.రామరాజు, ఏ.శివ ప్రసాద్ గౌడ్,యస్. ప్రభాకర్‌రావు,యం.చెన్న కేశవులు,పి.విజయ బాస్కర్,ఓబు లేసు,శ్రీరాములు, అనిల్, రాజయ్య,ఈశ్వర్ నాయక్, అమరా వతి, దార్ల శ్రీనివాసులు ఆచారి పాల్గొన్నారు



## గ్రామ కమిటీ అధ్యక్షుడుగా రెడ్డప్ప నాయుడు



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రెడ్డప్ప నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి తెలిపారు. గురువారం జరిగిన ఎన్నికలో నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ గుండ్లపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధమ్మ, మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ లు కాలా నారాయణ, బేరిశ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి రామచంద్ర, మధు, గులాం, నరసిం హులు, ఎమ్మార్పీఎస్‌వేట మల్లికార్జున, సురేంద్ర, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదనపల్లె తహసీల్దారుగా కె.కిషోర్ కుమార్ రెడ్డి బాధ్యతలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె మండల తహసీల్దారుగా కె.కిషోర్ కుమార్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న ధనుంజయులు కురబల కోట మండలానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ,ప్రజల అర్జీలను స్వీకరిస్తూ వారి సమస్యలపై వీఆర్వోలను సమ న్వయంచేసుకొనిపనిచేస్తామన్నారు.ప్రజలుసైతంతమకు సహకరించాలని వా రి వద్దఉన్నఆధారాలతోవస్తే సత్వర న్యాయం అందించేందుకు పనిచేస్తామని స్పష్టం చేశారు.మండలపరిధిలోఆక్రమణలపై దృష్టి సారించి తొలగిస్తామ న్నా రు.ప్రభుత్వస్థలాలనుఆక్రమిస్తేచట్టప్రకారంకఠినచర్యలు తీసుకుంటామన్నారు.

## ఆధార్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీలు

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం కుంపిణీపురం గ్రామ పంచాయతీలో పరిధిలో గల నూకినేని పల్లి గ్రామంలో ఏపాటు చేసిన ఆధార్ సెంటర్ ను మండల ఎంపీడీవో రాధాకృష్ణ,డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్ లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూకినేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్ కార్డు లో ఏవైనా సర్దుబాటు లు ఉంటే ఇక్కడకు వచ్చి చేసుకోవచ్చు అని పంచాయతీ ప్రజల తెలిపారు.



**విలేఖరులు కావలెను**

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

సూర్య
www.suryaa.com

# రైతుల అభివృద్ధి వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం

**– కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల**



**కలికిరి మేజర్‌న్యూస్:** రైతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల తెలిపారు. గురువారం వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ ముగింపు కార్యక్రమము కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి నందు సమన్వయకర్త డాక్టర్ కె. మంజుల పర్యవేక్షణలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మే 29వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు భారత ప్రభుత్వ కేంద్ర వ్యవసాయ శాఖ మరియు రైతు సంక్షేమ శాఖ మరియు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి సహకారంతో అన్నమయ్య జిల్లా మరియు చిత్తూరు జిల్లా (పడమట మండలాలు) నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖామంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ఈ దేశ రైతాంగాన్ని ఉద్దేశించి ఉపన్యసించే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించే విధంగా కెవికె నందు ఏర్పాటు చేశారు. డాక్టర్ కె. మంజుల, మాట్లాడుతూ ఈ 15 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా 45 గ్రామపంచాయతీలలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల శాస్త్రవేత్తలు మరియు అధికారుల బృందం పర్యటించి రైతులకు వ్యవసాయ, ఉద్యాన పంటలు, పాడి సంపద యాజమాన్యం మరియు పట్టు పరిశ్రమలో నూతన సాంకేతికతను, కొత్తరకం వంగడాలు పరిచయం చేస్తూ చీడపీడల యాజమాన్యంలో తగు జాగ్రత్తలు తెలుపుతూ రైతుల అనేక సందేహాలను నివృత్తి చేశారని తెలిపారు. అన్ని ప్రాంతాల రైతులు అడవి పందుల సమస్య, కరువు, కూలీల కొరత, గిట్టుబాటు ధర లేని మార్కెట్ పరిస్థితులను అధికారులకు వెలిబుచ్చారని తెలిపారు. కొన్ని గ్రామాల రైతులు ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. డాక్టర్ గంగరాజు (ప్రొఫెసర్, శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల) మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో పాడి పరిశ్రమ జీవనభృతిగా ఉందని, రసాయన ఎరువులను తగ్గించి పాడి పశువుల నుంచి పొందే సేంద్రీయ పదార్థాలను వ్యవసాయానికి వాడి భూసారాన్ని పెంపొం దించాలని, మందుల అవశేషాలు లేని పంట ఉత్పత్తులను పండిం చాలని సూచించారు. డాక్టర్ రాజా నాయక్ (ప్రొఫెసర్, ఉద్యాన కళాశాల, అనంతరాజుపేట) మాట్లాడుతూ మామిడిలో అంతర పంటలుగా పూలతోటలు వేయడం వలన ఆదాయాన్ని పెంచవచ్చని తెలిపారు. వివిధ ఉద్యాన పంటలలో చీడపీడలకు సమగ్ర సస్యరక్షణ విధానాలను వివరించారు.డాక్టర్ స్వరాజ్యలక్ష్మి( ప్రిన్సిపాల్, ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల, కలికిరి ) మాట్లాడుతూ టమోటా మరియు మామిడిలో విలువ జోడింపు ద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. డాక్టర్ కె. వెంకట ముని నాయుడు (సహాయ సంచాలకులు, ప్రాంతీయ పశువైద్యశాలకలికిరి) మాట్లాడుతూ పశు వుల పెంపకంలో రైతులకు ప్రభుత్వాలు ఇస్తున్నటువంటి వివిధ సంక్షేమ పథకాలు వివరించారు. డాక్టర్ నవీన్ (ప్రొఫెసర్, శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల) సూపర్ నేపియర్ తో పాటు మేలైన వార్షిక, బహువార్షిక పశు గ్రాసాల గురించి తెలియజేశారు. డాక్టర్ సంధ్యారాణి (చిత్తూరు, ఏరు వాకకేంద్రం, కోఆర్డినేటర్) వరి, వేరుశనగలో కొత్త రకాలు, సమగ్ర కలుపు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు.అభ్యుదయ రైతు రత్నశేఖర్ రెడ్డి సేంద్రీయ వ్యవసాయంలో తన అనుభవాలను వెలిబు చ్చారు.రైతులుశాస్త్రవేత్తలతోసేంద్రీయవ్యవసాయంపైచర్చా గోష్టి నిర్వహించారు. దిలీప్ ఫీల్డ్ ఆఫీసర్ చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్ ఇఫ్కోవారు ఔత్సాహిక పారిశ్రా మికవేత్త భారతి సహాయంతో డ్రోన్ ద్వారా నానో డీఏపీ పిచికారి ప్రదర్శన చేసి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతి కుమారి (అసిస్టెంట్ ప్రొఫెసర్, పాలిటెక్నిక్ ఉద్యాన కళాశాల), డాక్టర్ సుధీర్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల), డాక్టర్ పుష్ప (అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉద్యానవన కళాశాల అనంతరాజుపేట), కలికిరి పాలిటెక్నిక్ అధ్యాపకులు, కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు మరియు కెవికె సిబ్బంది పాల్గొన్నారు.

# వెలుగులో టి.బి.ముక్త్ భారత్ అభియాన్ ప్రత్యేక క్యాంపెయిన్





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రత్యేక క్యాంపెయిన్ ను విజయవంతం చేద్దామని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు టి.బి పర్యవేక్షకులు ప్రభాకర్ పేర్కొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు గురువారం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ,టి.బి పర్యవేక్షకులు ప్రభాకర్ తదితరులు మదనపల్లి రూరల్ పరిధిలోని అమ్మచెరువు మిట్టలో ఉన్న వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి మరియు కన్వీనర్ భాగ్యలక్ష్మిల ఆధ్వర్యంలో టి.బి వ్యాధిపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ (డి.హెచ్.ఈ.ఓ) మాట్లా డుతూ టి.బి.ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు,ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగత్రాగు వారిని,మద్యంసేవించువారిని,గతంలోటి.బి.జబ్బువచ్చి భాగైన వారిని,హెచ్.ఐ.వి పాజిటివ్ వారిని,బి.ఎమ్.ఐ 18 కంటే తక్కువ ఉన్న వారిని,గర్భవతులను, షుగర్ ఉన్న వారిని,దీర్ఘకాలిక జబ్బులు ఉన్న వారిని గుర్తించి వారికి గళ్ళ పరీక్షలు నిర్వహించి,వారికి పాజిటివ్ వచ్చిన యెడల ఆరునెలల చికిత్స ఉచి తంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు.చికిత్స సమయంలో రోగి ఖాతాలో రూ.1000 జమ చేయడం జరుగుతుందన్నారు. మంచి పౌష్టికాహారం తీసు కోవడం కోసం ఈపైకం వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. టి.బి.రోగులకు పౌష్టికాహారం అందించుటకు అనగా వారిని దత్తత తీసుకోవడానికి పోషన్ మిత్రులు ముందుకు రావాలా న్నారు.ఇందులో భాగంగా వెలుగు స్వచంద సేవా సంస్థ తరపున 10మంది టి.బి.రోగులకు పౌష్టికాహారం ఇవ్వడానికి దత్తత తీసుకోవడం జరిగింది.విభిన్న ప్రతిభావంతుల పాఠశాల విద్యార్థులకు అవగా హనకల్పించివారిచేటి.బి.ముక్తభారత్‌ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం ప్లకార్డ్స్ ప్రదర్శన చేస్తూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,వెలుగు సోసియల్ వర్కర్ గీత,విభిన్న ప్రతిభావంతుల పాఠశాల ప్రిన్సిపాల్ లీనా కుమారి,వెలుగు సిబ్బం ది, టి.బి. యూనిట్‌సిబ్బందిసుశీల,వనజ,ఆశ్రమఏ.ఎన్.ఎంగీత,కొల్లబైలుఏ.ఎన్.ఎం జ్యో తి,ఎమ్.ఎల్.హెచ్.పిశ్రావణి,ఆశాకార్యకర్తలునిస్సిజేసి,రెడ్డికుమారి పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తిమ్మసముద్రం ఆంజనేయ స్వామి తిరునాళ్ళ

**సుండుపల్లె మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిమ్మసముద్రం మట్టి చెట్టు వద్ద నాలుగు రోజులుగా జరిగిన ఆంజనేయ స్వామి తిరునాళ్ళ ఉత్సవాలు చివరి రోజు ఘనంగా ముగిశాయి.మూడు రోజులు స్వామివారికి అభిషేక పూజలు, ఆకు పూజలు, అర్చనలు, సీతా రామ లక్ష్మణ ఆంజనేయ స్వాముల ఉత్సవ విగ్రహాలు గ్రామోత్సవం ను భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు.చివరి రోజు గురువారం తెల్లవారు జామున నుంచి ఆంజనేయ స్వామి ,శివాలయం, అమ్మవారి ఆలయాల లో దర్శణాలకోసం భక్తులు క్యూ కట్టారు.ఆంజనేయ స్వామికి మొక్కులు చెల్లించు కోవడం లో భాగంగా తిమ్మసముద్రం, సుండు పల్లె పంచాయతీ ల తో పాటు వివిధ గ్రామాల నుంచి 17చాందినీ బండ్లు ఆలయానికి వచ్చాయి.ఈ సందర్భంగా కోలాటాల, చక్క భజనల హెూరులు,బాణసంచా వెలుగులను తిలకించడానికి వచ్చిన భక్తులతో ఆలయాల ప్రాంగణాలు కిటకిట లాడాయి. తిమ్మసముద్రం కు చెందిన స్వర్గీయ జక్కంపూటి రాజ గోపాల్ నాయుడు, దొండేటి సుబ్రమణ్యం నాయుడు ల కుటుంబ సభ్యులు తమ చాందినీ బండ్ల వద్ద ఏర్పాటు చేసిన కోలాట భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఆలయం వద్ద తలలపై బిందెల ను వుంచుకుని వాటిపై కర్పూరం వెలిగించి చేసిన కోలాట కళాకారుల నృత్యం ఆకట్టుకుంది.ఆంజనేయ స్వామికి పలువురు చలువ బోనాలు సమర్పించి పూజలు చేయించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు



# ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన (సోలార్ ) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– రూఫ్ టాప్ సోలార్ ప్రతి ఒక్కరూ అమర్చుకోవాలి**
**– మొదటిగా రిజిస్ట్రేషన్ చేసుకోండి 78,000 సబ్సిడీ పొందండి**
**– మండల విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు**



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన (సోలార్ )పథకాన్ని సుండుపల్లి మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ఇంటి యజమాన్య దారులు ఆన్లైన్ ద్వారా అప్లై చేసి పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన (సోలార్ )పథకం ద్వారా మూడు కిలో వాట్ల వరకు 78,000 రూపాయల వరకు ప్రతి ఇంటి యజమాని సబ్సిడీ పొందవచ్చునని అలాగే బీసీ కులాలకు చెందిన వారైతే అదనంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి 20000 రూపాయలు పొందవచ్చునని తెలిపారు. ఈ పథకం మొట్టమొదటిగా కోటి మంది లబ్ధిదారులు చేసుకున్న వారికే ఈ సబ్సిడీ లోను వర్తిస్తుందని, అలాగే ఈ పథకాన్ని ఆన్లైన్లో సంబంధిత లైన్మెన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఏవైనా ఈ పథకం గురించి సందేహాలు ఉంటే విద్యుత్ లైన్మెన్ లో గాని సుండుపల్లి విద్యుత్ శాఖ అధికారి గాని సంప్రదించవచ్చునని తెలియజేశారు.

# నేడు మండల సర్వసభ సమావేశం

**ఎంపీడీవో సుధాకర్ రెడ్డి**



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రంలోని మండల అభివృద్ధి భవనము నందు శుక్రవారం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించ బడుతుందని మండల ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు, పాత్రికేయ మిత్రులు హాజరుకావాలని తెలియజేశారు.

# వివాహ వేడుకకు హాజరైన నిస్సార్ అహమ్మద్

**– నూతన వధూవరులను ఆశీర్వదించిన వైకాపా సమన్వయకర్త**

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,కురబలకోట మండలం,నందిరెడ్డిగారిపల్లికి చెందిన పఠాన్ ముబారక్ ఆత్మీయ ఆహ్వానం మేరకు కుమారుడు పఠాన్ హారూన్ రషీద్ వివాహ వేడుకలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరయ్యారు.అంగళ్లు భారత్ కల్యాణ మండపంలో జరిగిన వివాహానికి నిస్సార్ అహమ్మద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వివాహనికి మదనపల్లె,తంబళ్లపల్లె నియోజకవర్గాల నుంచి వైయస్సార్ పార్టీ నాయకులు హాజరయ్యారు.హాజరైన నాయకులను నిస్సార్ అహమ్మద్ పేరు,పేరునా పలకరించారు.ఈ వివాహ వేడుకలలో సర్పంచ్ మదర్ సాబ్, మురాషా సాబ్,ఖాదర్, బాషాసాబ్, యూనస్,జబివుల్లా, యాసిన్, అబ్దుల్లా, ఖిజార్ ఖాన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా సాగుతున్న కూటమి పాలన

- ఏడాది పాలన విజయోత్సవ సభలో కూటమి నాయకులు - టీడీపి-జనసేన-బీజెపి మైత్రి రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన సాగుతోందని టిడిపి,జనసేన,బిజెపి నాయకులు స్పష్టం చేశారు.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా మాజీ సైనికుల సంఘం డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు కుమారుడు నారా లోకేష్ యువసేన వ్యవస్థాపకుడు కంచర్ల చింటూ ఆధ్వర్యంలో నిమ్మనపల్లి సర్కిల్ నందు గురువారం విజయోత్సవ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్,జనసేన రాయలసీమ కో-కన్వీనర్ రామదాస్ చౌదరి,రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,జోళపాలెం దేవేంద్ర (చిన్న), జనసేన పార్టీ నాయకులు జంగాల శివరాం రాయల్, బీజేవైఎం నాయకులు బండి ఆనంద్,బిజెపి మండల రూరల్ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి,కంచర్ల బాబి,మదన పల్లి డివిజన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,ప్రకాష్ ,హేమంత్ చౌదరి,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఆర్.జె.వెంకటేష్‌మాట్లాడుతూ ఏపీలో అరా చక పాలనకు తెరదించి నేటికి ఏడాది అయిందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వారి అరాచకాలకు ప్రజలు భయ భ్రాంతులకుగురయ్యేవారన్నారు.వారి దాడులు,దౌర్జన్యాలు ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించే వారన్నారు.2024 లో ఏపీ ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారన్నారు.ఏపీలో ఏడాది పాలన అద్భుతంగా సాగిందని సీఎం చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయం తో పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఇందుకు ప్రధాని మోడీ సంపూర్ణ సహకారం అంది స్తున్నారని కొనియాడారు.ఎన్నికల ముందు చెప్పినట్లుగానే సూపర్ సిక్స్ హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు.మూడు పార్టీల మైత్రి మున్ముందు మరిం త బలపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.సీఎం చంద్రబాబు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్, ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ఆయన కితాబు నిచ్చారు. అనంతరం జనసేన రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కూటమికి కెప్టెనుగా సీఎం నారా చంద్రబాబు నాయుడు వ్యవహరించగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సాధించాడని ప్రశంసిం చారు.2019లో మాజీసీఎంస్వర్గీయరాజశేఖర్‌రెడ్డితనయుడిగా జగన్మోహన్ రెడ్డికి ఒక అవకాశం ఇచ్చారని, 2024లో అరాచకాలను భరించలేక కూటమి పార్టీలకి ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు.వైసీపీ కబంధ హస్తాల నుండి ఏపీ చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ప్రధాని నరేంద్ర మోడీని ఏకతాటిపైకి తీసుకురావడంలో డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ క్రియాశీలక పాత్ర పోషించారు న్నారు. అనంతరం బిజెపి సీనియర్ నేత చల్లపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఏపీ అభివృద్ధికికేంద్ర సంపూర్ణ సహకారం అంది స్తోందన్నారు. కూటమి పాలనతో వికసిత్ ఆంధ్ర ప్రదేశ్‌దిశగా అడుగులుపడుతున్నాయన్నారు. అనం తరం లోకేష్‌యువసేనవ్యవస్థాపకుడుకంచర్లచింటూ మాట్లాడు తూ కూటమి పార్టీలలోఅత్యంత అనుభవం కలిగిననాయ కులుఉన్నారనివారినిస్పూర్తిగాతీసుకొనియువత రాజకీయా ల్లోకి ప్రవేశిస్తున్నార న్నారు. తన ఆహ్వా నంమేరకు ఈ విజయోత్సవసభకువిచ్చేసినటిడిపి,జనసేన,బిజెపి నాయకు లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# విశాఖ ఉక్కు పరిశ్రమలో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ ఆపాలి - ఆర్అండ్‌బి కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటీయూసీ నిరసన



**రాజంపేట, మేజర్ న్యూస్:** విశాఖ ఉక్కు పరిశ్రమలో తొలగించిన 2500 మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, పరిశ్రమను ప్రైవేటీ కరణ ఆపాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గాలి చంద్ర జిల్లా కార్యదర్శి సికిందర్, ఆటో వర్కర్స్ జిల్లా ఉపా ధ్యక్షు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు గురువారం రాజంపేట ఆర్ అండ్ బి అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో నిరసన తెలి పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ యాజ మాన్యం కాంట్రాక్టు కార్మికు లను అక్రమంగా తొలగిస్తోందని ఆరోపించారు. ఇప్పటికే 2500 మందిని తొలగించారన్నారు. వర్క్ టెండర్ల రెన్యువల్ చేయకుండా మరో 1500 మందిని తొలగిం చారని,1200 మంది పర్మినెంట్ కార్మికులను వీఆర్ఎస్ పేరుతో తొలగించారన్నారు. ఇప్పుడు మరో మూడు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడానికి పేర్ల జాబితాను సిద్ధం చేశారన్నారు. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాలను రక్షించుకోవడం కోసం 12 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మె చేయాల్సిన స్థితిని యాజ మాన్యం కల్పించిందన్నారు. సమ్మెను అణచి వేయ డానికి పెద్ద ఎత్తున పోలీసు బలగాలను గతంలో ఎన్నడూ లేనివిధంగా డిపార్ట్మెంట్లో మోహరించి కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపిం చారు. డ్యూటీలకు వెళ్లాలని ఒత్తిడి చేయడం, భయపెట్ట డం, అక్రమ కేసులు పెడతామని హెచ్చరించడం, అక్రమంగా అరెస్టులు చేయడం వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గత నాలుగేళ్ల నుండి విశాఖ స్టీల్ ప్లాంట్ వ్యూహాత్మక అమ్మకానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటం చేస్తున్నారని అన్నారు. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం అత్యంత నియంతృత్వంగా గత నాలుగేళ్ల నుండికార్మికులహక్కులు,ఆర్థిక ప్రయోజనాలు, సౌకర్యాలు కోతలు విధిస్తూ అనేక చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడు తోందని విమర్శించారు. అయినప్పటికీ కార్మికులు ఎంతో కష్టపడి పని చేస్తూ స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తిని అధికం చేయడం జరిగిందన్నారు.యోగా డే సందర్భంగా విశాఖ వస్తున్నప్రధానిమోడీవిశాఖ ఉక్కు పరిశ్రమలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకుంటామని, ప్రైవేటీకరణ ఆపుతామని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోభవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నరసింహ.మహమ్మద్.పి.సుబ్రహ్మణ్యం,నన్నేసాహెబ్, వెం కటప్ప,వెంకటస్వామి,కాయలరమణ,గోవింద్,ఆటో వర్క ర్స్‌యూనియన్ నాయకులు సాయి వెంకటేష్ పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ బాలల భవిష్యత్తుకు అవరోధం : డివిజనల్ లేబర్ ఆఫీసర్ ఇర్ఫాన్ హుస్సేన్

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** బాలకార్మిక వ్యవస్థ ఉండే ఏ ప్రాంతంలోనైనా అక్కడి బాలల భవిష్యత్తుకు అవరోధమేనని పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ అన్నారు.నేడు ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోర్డ్ సంస్థ పట్టణంలోని అంబేద్కర్ కాలనీ,వడ్డిపల్లిలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యం బాలల భవితకు పునాది చిన్ననాటినుండి పిల్లలను పాఠశాలకు పంపించి అలవాటు ప్రతి కుటుంబంలో రావాలన్నారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా మదనపల్లి డివిజనల్ లేబర్ ఆఫీసర్ ఇర్ఫాన్ హుస్సేన్ పాల్గొని మాట్లాడుతూ బాల కార్మికులు లేకుండా పోవాలంటే తల్లితండ్రులు అవగాహన కలిగి వారి పిల్లలను పాఠశాలకు పంపించి, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఉపయోగించుకోవాలని తెలిపారు.అప్పుడే బాలకార్మిక వ్యవస్థ సమూలంగా రూపుమాపవచ్చునని తెలిపారు.ప్రతి ఒక్కరు బాలకార్మిక రహిత సామాజ స్థాపనకు అందరం సమష్టి కృషితో పని చేస్తేనే సాధ్యమని,సమాజంలో బాలకార్మికులను సం పూర్ణంగా లేకుండా చేయాలంటే ప్రజలు,ప్రజా ప్రతి నిధులు,ప్రభుత్వ అధికారులు,స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసికట్టుగా కృషి చేసినపుడే బాలకార్మిక నిర్మూలన సాధ్యమని తెలిపారు బాలకార్మిక రక్షణ మరియు నియం త్రణ సవరణ చట్టం 2016 ప్రకారం 6నుండి 14 సంవత్సరాల బాలబాలి కలు ఇళ్లలోగాని, పరిశ్రమలలో గానీ,వ్యాపారాలలోగాని,మరియు కూలి పనులలో ఫుల్ టైంగా గాని,పార్ట్ టైంగా గాని పనులలో పెట్టుకోకూ డదన్నారు.అదేవిధంగా 15 నుండి 18 సంవత్సరాల పిల్లలు ప్రమాదకరమైన పనులలో పెట్టుకోకూడదని,చట్టం చెప్పుతుంది అలా పెట్టుకున్నట్లయితే పైచట్టం ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్ర



మంలో పోర్డ్ సంస్థ ప్రతినిధులు నిర్మల, సుభాషిణి, స్వర్ణ, జలజ, అల్తాఫ్,జయలక్ష్మి,నరసింహ,సచివాలయం అడ్మిన్ శ్రీకా ంత్ రెడ్డి,అంగన్వాడీ టీచర్లు పుష్పలత, పద్మావతి, సుజన,ఆశా వర్కర్లు పీఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ ధరణినిపై దాడి చేసిన టిడిపి కార్యకర్త మహేష్‌ను అరెస్టు చేయాలి

**పీలేరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పీలేరు హాస్పిటల్ నంద సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నటువంటి ధరణి కుమార్ మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడైన ధరణిపై టిడిపి నాయకుడు అయినటువంటి మహేష్ అనే వ్యక్తి ప్రభుత్వ హాస్పిటల్ నందు డ్యూటీలో ఉన్నధరణిపై కాలితో తన్ని దాడి చేసిన టిడిపి నాయకుడు మహేష్ ను వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ కింద అరెస్ట్ చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముల్లంగి చంద్రయ్య డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా ఏ ప్రభుత్వం వచ్చినా దళితులుపై దాడులు ఆగడం లేదన్నారు దళితులపై జరుగుతున్నటువంటి దాడులను ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి దళితులపై జరుగుతున్నటువంటి దాడులను అరికట్టాలని ఏపీ ఎమ్మార్పీఎస్ తరఫున నేను విజ్ఞప్తి చేస్తున్నా దళితులపై దాడులు ఇలాగే కొనసాగితే గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి కూడా పడుతుందని , ఎస్సీ ఎస్టీ అటాస్టీ చట్టాలను ప్రభుత్వాలు వారి స్వార్థం కోసం తప్పితే నిజమైన దళితులకు జరిగితే ఎస్సీ ఎస్టీ



కేసు ఎక్కడ ఉపయోగపడలేదు అని,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్షాలపై ఎస్సీ ఎస్టీ చట్టం ఉపయోగిస్తున్నారు ధరణి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి డీఎస్పీ విచారణ జరిపి న్యాయంచేయాలని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నా లేని పక్షంలో ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాలతో కలిపి రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాసులు ఏ నాగేశ్వరయ్య ఆంజనేయులు ఈపురు ఆంజనేయులు శేషాద్రి బాబు అశోక్ సామ్రాట్ పత్తిపాటి వెంకటేష్ ఎస్టి నాయకులు పాపులమ్మ పాపయ్య తదితరులు పాల్గొన్నారు

## ఏబీవీపీ అన్నమయ్య జిల్లా కన్వీనరుగా సాయి హితేష్




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యం లో ఈనెల 8 నుంచి 11 వరకు అనంత పురంలో జరిగినటువంటి ప్రాంత అభ్యాస వర్గ సమావేశాలలో అన్నమయ్య జిల్లా కన్వీనరుగా మదనపల్లి పట్టణానికి చెందిన సాయి హితేష్ ను ఎన్నుకున్నారు.ఈ సంద ర్భంగా సాయి హితేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అన్నమయ్య జిల్లా కన్వీ నరుగా బాధ్యత అప్పగించిన రాష్ట్ర శాఖకి కృతజ్ఞతలు తెలిపారు.తాను 2018 నుంచి ఏబీవీపీలో పనిచేస్తూ గతంలో మదనపల్లి నగర కార్యదర్శిగా,చిత్తూరు జిల్లా కో-కన్వీనరుగా,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబరుగా,రాష్ట్ర స్కూల్స్ కన్వీనరుగా బాధ్యతల్లో పనిచేశారని పేర్కొన్నారు.ఇప్పుడు అన్నమయ్య జిల్లా కన్వీనరుగా బాధ్యత అప్పగించడం సంతోషకరమన్నారు.జిల్లాలోని విద్యారంగ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# సోలార్ రూఫ్ టాప్ అవగాహన సదస్సు

### డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కరరావు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూర్ మండలం రాఘవరాజపురం విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణం నందు ఈరోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకుసోలార్‌రూట్‌టాప్ అవగాహన సదస్సు ఉంటుంది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులుసోలార్‌రూఫ్ టాప్ అమర్చుటకు విధి విధానాలు చర్చిస్తారు మరియు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయు ఏజెన్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. దీనికి సంబంధించి రుణ సదుపాయం సులభంగా పొందుటకు వెలుగు సిబ్బంది మరియు బ్యాంక్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున కోడూరు మండల ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సోలార్ రూఫ్ టాప్‌కి సంబంధించిన సందేహాలను అధికారులతో చర్చించి నివృత్తి చేసుకొని ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకో గలరు అని భాస్కర్ రావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు.

# జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా విస్తృతస్థాయి సమావేశం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట పార్టీ కార్యాలయం వేదికగా రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కుమార స్వామి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు దాసరాజు జయప్రకాశ్ నారాయణ వర్మ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ పర్యవేక్షణలో కిసాన్ మోర్చా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గడ్డం చంగల్ రాజు , కిసాన్ మోర్చా హార్టికల్చర్ మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు, రైల్వే కోడూరు మండల అధ్యక్షులు పాయం శ్రీధర్ మరియు ప్రధాన కార్యదర్శి కుప్పల కిరణ్ కుమార్ మీడియా ప్రతినిధి ,గడికోట సాంబశివ మరియు గడికోట సోమశేఖర్ మహిళా నాయకురాలు జ్యోతి మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# నేతివారిపల్లె జాతరలో, పసల సాయి విందులో ముక్కా వరలక్ష్మ, యువనేత ముక్కా సాయివికాస్ రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** చిట్వేల్ మండలం,నేతి వారిపల్లి గ్రామంలో గంగమ్మతల్లి జాతర మహెూత్సవ వేడుకకు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించిన రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి మరియు తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ముందుగా జాతరకు గ్రామస్తులు, భక్తులు ఘన స్వాగతం పలికారు . అమ్మ వారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజ లందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఏ కూటమి నాయకులు పాల్గొన్నారు . అంతేకాకుండా పసల కుటుం బసభ్యులు పసలజ్యోతిమాజీ ఎం పీటీసీ,పసల సాయి ప్రతాప్,తనూజ,నిహిత్ కృష్ణా,పసల సాయి పవన్ కళ్యాణ్, దివ్యా, దేవాన్ష్,సాయి సంతోష్,స్పందన మొదలగువారు పాల్గొన్నారు.

